ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

సంపుటి - 02 సంచిక -190 పేజీలు - 08 వెల - 04/-

ఆదివారం 4 మే 2025

## అధికారుల బాధ్యతారాహిత్యం?

సింహాచలం దుర్ఘటన

: విచారణలో వెలుగు చూస్తున్న కీలక అంశాలు

కమిటీ విచారణలో ఆలయ ఈవో, ఇంజినీరింగ్, టూరిజం కార్పొరేషన్ అధికారుల బాధ్యతారాహిత్యం

గోడ నిర్మాణానికి డిజైనలు, అనుమతులు లేని వైనం

మూడు అంతస్తులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతులు లేని వైనం వెలుగులోకి



2లో

## మోదీ మద్దతు, వ్యాఖ్యలతో
# రాష్ట్రానికి భరోసా ..!

**మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్**

- ఇక అంతా మీ చేతుల్లో ఉంది: మంత్రి నారాయణతో సీఎం చంద్రబాబు
- అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభ సభ విజయంపై సీఎం హర్షం
- మోదీ మద్దతు, వ్యాఖ్యలతో రాష్ట్రానికి భరోసా లభించిందన్న సీఎం
- సభ విజయానికి సమష్టి కృషి కారణమని నేతలకు అభినందనలు.
- మూడేళ్లలో నిర్మాణాలు పూర్తి చేయాలని మంత్రి నారాయణకు నిర్దేశం

**అమరావతి మే 3 ఆంధ్ర ప్రగతి :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పనుల పునఃప్రారంభ కార్యక్రమం విజయవంతం కావడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూటమికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అమరావతి ఆవశ్యకతను చాటిచెప్పేందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా పనులను పునఃప్రారంభించినట్లు సీఎం స్పష్టం చేశారు.మిగతాది 2లో...



## కుల గణన కాదు.. కులాల సర్వే చేశారు

తూతూ మంత్రంగా కాంగ్రెస్ కార్యక్రమం

రాజ్యాంగబద్ధంగా కుల, జనగణనచేస్తాం

దేశంలో మౌలిక వసతులకు రూ.లక్షల కోట్లు: కిషన్‌రెడ్డి



హైదరాబాద్, **మే 3 ఆంధ్ర ప్రగతి :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేయలేదని, కులాల సర్వే మాత్రమే చేసింద ని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆ సర్వే కూడా తూతూమంత్రంగా ముగించిందని, బీసీలకు అన్యాయం చేసేలా ముస్లింలను బీసీ జాబితాలో చేర్చిందని మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కులగణనను రాజ్యాంగం ప్రకారం, చట్ట ప్రకారం చేయాలని అన్నారు. తమ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా దేశంలో మిగతాది 2లో...

## రైతుల కష్టాలు పట్టవా?

మీరు కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా?

ప్రభుత్వంపై జగన్ ఫైర్

ప్రభుత్వం మార్కెట్లో జోక్యం చేసుకోవడం లేదని విమర్శ

మిర్చి కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులను మోసం చేసిందంటూ ఆగ్రహం



**అమరావతి మే 3 ఆంధ్ర ప్రగతి :** రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వారి గోడును పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. అన్నదాతలు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా, ప్రభుత్వ యంత్రాంగం కనీసం స్పందించకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబును ఉద్దేశించి ట్వీట్ చేశారు."చంద్రబాబు గారూ%ౌ% కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడు పట్టించుకోవడం లేదు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టుబడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు. మీరు, మీ మంత్రులు, యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా?

మిగతాది 2లో...

## ఓవైపు ఎండలు
## మరోవైపు పిడుగులు...

**ఆంధ్రప్రదేశ్‌లో భిన్న వాతావరణ పరిస్థితులు**

సోమ, మంగళవారాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన వర్ష సూచన

ఆదివారం పలు జిల్లాల్లో తేలికపాటి జల్లులకు ఆస్కారం

తిరుపతి జిల్లాలో అత్యధికంగా 42.8ిీ%జ% ఉష్ణోగ్రత నమోదు



**అమరావతి మే 3 ఆంధ్ర ప్రగతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులపై రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ స్పందించారు. ఒకవైపు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, మరోవైపు పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మిగతాది 2లో...




2లో

## అందగత్తెలు వచ్చేస్తున్నారు!

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మిస్ కెనడా మోరిసన్‌కు సంప్రదాయ స్వాగతం

నేడు, రేపు 120 దేశాల పోటీదార్ల రాక

మిస్‌వరల్డ్ వేదికగా మెడికల్ టూరిజంపై ప్రచారం.. 16న 'ఏఐజీ'లో కార్యక్రమం

## మానవాళి మనుగడకు ఉగ్రవాదం
# ప్రమాదకరం..!

- దాన్ని ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉన్నాం
- దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం
- మరోఆరు ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ
- అంగోలా అధ్యక్షుడి పర్యనటతో సంయుక్త మీడియా సమావేశం

**న్యూఢిల్లీ మే 3 ఆంధ్ర ప్రగతి :** మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోదీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతున్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రదాని తెలిపారు.

మిగతాది 2లో...





## పాక్‌పై భారత్
# ఆర్థిక దాడి

**దిగుమతులపై పూర్తి నిషేధం విధింపు**

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ కఠిన చర్యలు

వాయు, ఉపరితల మార్గాల్లో మెయిల్స్, పార్సిళ్ల మార్పిడి నిలిపివేత

ఆంక్షలు తక్షణమే అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడి



2లో

# మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం..!

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం అని మోదీ పునరుద్ఘాటించారు. ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా అని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టు-



ముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది.

ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కో రాక సందర్భంగా ఆయనతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నపుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ -ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాం.. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచామని అన్నారు.

# పాక్‌పై భారత్ ఆర్థిక దాడి

## దిగుమతులపై పూర్తి నిషేధం విధింపు

న్యూఢిల్లీ, **మే 3 ఆంధ్ర ప్రగతి :**
దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని, పాకిస్థాన్‌పై ఆర్థికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత ప్రభుత్వం పాక్ దిగుమతులపై నిషేధం విధించింది. ఈ నిషేధం విదేశీ వాణిజ్య విధానం 2023లో భాగంగా కొత్త నిబంధనగా చేర్చబడింది. దీనిలో భాగంగా, పాకిస్థాన్ నుంచి ఉత్పత్తులు దిగుమతి చేసుకునే లైసెన్సులను రద్దు చేయడం, ఎలాంటి సరుకుల ప్రవేశానికి అనుమతి ఇవ్వకపోవడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ నిషేధంతో పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. భారత ప్రభుత్వం ఈ చర్యను అంతర్జాతీయ వేదికలపై కూడా న్యాయబద్ధంగా నిలబెట్టే ప్రయత్నం చేయనుంది. ఉగ్రవాదంపై సోరులో ఇది ఒకటని తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ సంబంధాలు మరింత దిగజారాయి. ఈ క్రమంలోనే భారత ప్రభుత్వం పాకిస్థాన్ నుంచి అన్ని రకాల దిగుమతులపై నిషేధం విధించింది. జాతీయ భద్రత, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిషేధం వెంటనే అమలులోకి వచ్చింది. రవాణాలో ఉన్న వస్తువులతో సహా పాకిస్థాన్ నుంచి వచ్చే లేదా ఆ దేశం నుంచి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులపై వర్తిస్తుంది. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో లేదా అక్కడి నుంచి ఎగుమతి చేయబడిన అన్ని వస్తువుల దిగుమతి లేదా రవాణా అన్నీ కూడా వెంటనే నిషేధించబడతాయి. ఈ నిషేధానికి మినహాయింపు కోసం భారత ప్రభుత్వం



ముందస్తు అనుమతి అవసరమని వాణిజ్య మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది.
పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడితో దాయాదితో అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న భాతర్ ఇలా మరో గట్టి షాకిచ్చింది. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్నిరకాలా వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా సరే పాక్ నుంచి ఎలాంటి వస్తువులను అనుమతించబోం. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే.. భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. భారత్-పాకిస్థాన్ మధ్య వాణిజ్యానికి ఉన్న ఏకైక రవాణా మార్గం అటారీ-వాఘా సరిహద్దు. ఇప్పటికే దాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. ఇక,
2019లో పుల్వామా దాడి తర్వాత నుంచి దాయాది నుంచి మనం చాలావరకు దిగుమతులు తగ్గించుకున్నాం. పాక్ ఉత్పత్తులపై కేంద్రం 200శాతం సుంకం విధించింది. కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు, పండ్లు, నూనెగింజల వంటి వాటిని మాత్రమే దాయాది నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.
పాక్‌లోని కొన్ని పరిశ్రమలు భారత్‌కు చేసే ఎగుమతులపైనే ఆర్థికంగా ఆధారపడుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ఎ÷-లాస్టిక్స్, విలువైన లోహ సమ్మేళనాలు, మినరల్ ఫ్యుయల్స్, నూనె ఉత్పత్తులు, కొన్ని రకాల పిండి పదార్థాలు, బంక, ఎంజైమ్స్, వర్ణ ద్రవ్యాలు, మసాలా దినుసులు వంటివి దిగుమతి చేసుకునే వస్తువుల్లో ఉన్నాయి. ఇప్పుడు భారత్ వాటిపై నిషేధం విధించడంతో పాక్‌లో ఆయా రంగాల పరిశ్రమలు
కుదేలయ్యే అవకాశం ఉంది. మరోవైపు, పాకిస్తాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ మూసివేసింది. ఆ దేశ జెండాతో ఉన్న ఓడలు భారత పోర్టుల్లోకి రాకుండా కేంద్రం నిషేధం విధించింది. భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేసింది. ఇప్పటికే పాక్ విమానాలకు మన గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే.

# అందగత్తెలు వచ్చేస్తున్నారు!

హైదరాబాద్, **మే 3 ఆంధ్ర ప్రగతి :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన మిస్ వరల్డ్-2025 పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల సుందరీమణులు హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. కెనడా నుంచి శనివారం సాయంత్రం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మిస్ కెనడా కా?ృథరన్ మోరిసన్‌కు రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు ఘనస్వాగతం పలికారు. యువతులు సంప్రదాయ నృత్యాలు చేస్తుండగా.. తెలంగాణ సంప్రదాయం ప్రకారం హారతి పట్టి, నుదుటన బొట్టుపెట్టి, మెడలో పూలమాల వేసి ఆమెను ఆహ్వానించారు. అనంతరం ఆమెను ఆతిథ్యం ఇచ్చే హెూటల్‌కు తీసుకువెళ్లారు. ఇప్పటికే మిస్‌వరల్డ్ సంస్థ సీఈవో, చైర్‌సర్పన్ మిస్ జూలియా ఎవెలిన్ మోర్లీ, మిస్‌వరల్డ్ ప్రతినిధి మిస్ కెర్రి హైదరాబాద్ చేరుకోగా.. ఆది, సోమవారాల్లో 120 దేశాల నుంచి పోటీదారులు, ప్రతినిధులు రానున్నారు. ప్రపంచ స్థాయి సదుపాయాలు, సాంకేతికత, నిపుణులైన వైద్యులు, ఉన్నత ప్రమాణాలతో వైద్య చికిత్సలను అందిస్తూ గుర్తింపు పొందిన తెలంగాణను మెడికల్ టూరిజం హబ్‌గా ప్రపంచానికి పరిచయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం రేవంత్‌రెడ్డి మార్గదర్శకాల మేరకు త్వరలో జరగనున్న మిస్ వరల్డ్ పోటీల వేదికగా ఈ విషయాన్ని చాటిచెప్పేందుకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఈ నెల 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ -2025 పోటీలు జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో 120 దేశాల ప్రతినిధులు పాల్గొనడమే కాకుండా 150పైగా దేశాల్లో ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం కానుంది. ఈ వేదిక ద్వారా మెడికల్ టూరిజంపై ప్రచారం చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా హెల్త్ టూరిస్టులను ఆకర్షించాలని ప్రభుత్వం భావిస్తోంది.



ఈ మేరకు 16వ తేదీన తెలంగాణ మెడికల్ టూరిజంపై పరిచయ కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగా ఏర్పాట్లు చేస్తోంది. తక్కువ ఖర్చుతో అందిస్తున్న వైద్య్య సవలు, మెడికల్ టూరిజంలో తెలంగాణ సాధిస్తున్న ప్రగతిని తెలియజేసేలా హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో మెడికల్ టూరిజం ఈవెంట్‌ను నిర్వహించేందుకు కసరత్తు జరుగుతోంది.

**సీఎస్ సమీక్ష**

మిస్‌వరల్డ్ 2025 పోటీదారులు, ప్రతినిధులకు శంషాబాద్ విమానాశ్రయంతోపాటు హెూటళ్ల వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సీఎస్ కె.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో శనివారం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మిస్‌వరల్డ్ పోటీల్లో పాల్గొనే పోటీదారులు, అతిథులు, ప్రతినిధుల కోసం సమగ్ర సమాచార బుక్‌లెట్‌లను సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. వారు సందర్శించే ప్రదేశాలను యుద్ధ ప్రాతిపాదికన సుందరీకరించాలని ఆదేశించారు.

**హెరిటేజ్ వాక్ ఏర్పాట్లను పరిశీలించిన సీపీ**

చార్మినార్: మదీనా, పత్తర్‌గట్టి, గుల్జర్ హౌస్, చార్మినార్, లాడ్ బజార్ గాజుల మార్కెట్ నుంచి చౌమొహల్లా ప్యాలెస్ వరకు మిస్ వరల్డ్ పోటీదారులు ఈనెల 13న హెరిటేజ్ వాక్ నిర్వహంచనున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఏర్పాట్లను పరిశీలించారు. చౌమొహల్లా ప్యాలెసలో వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. చార్మినార్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సరిత మాట్లాడుతూ మదీనా నుంచి చార్మినార్ వరకు గాజుల షాపులను అందంగా తీర్చిదిద్దాలని వ్యాపారులకు సూచించామని, ఆయా మార్గాల్లో రోడ్లు, వీధి దీపాలు ఆధునికీకరిస్తున్నామని, ఎక్కడా చెత్త కనబడకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# ఓవైపు ఎండలు మరోవైపు పిడుగులు...

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులపై రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ స్పందించారు. ఒకవైపు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, మరోవైపు పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
సోమవారం, మంగళవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని కూర్మనాథ్ వివరించారు. అదే సమయంలో, రాబోయే రెండు రోజులు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కూడా అధికంగా నమోదయ్యే సూచనలు ఉన్నాయని, కొన్ని చోట్ల 41.5 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. ఆదివారం నాడు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని ఆయన సూచించారు. నేటి ఉష్ణోగ్రతల వివరాలను వెల్లడిస్తూ, తిరుపతి జిల్లా మంగనెల్లూరులో అత్యధికంగా 42.8 డిగ్రీల సెల్సియస్, ప్రకాశం జిల్లా బొట్లగూడూరులో 41.5 డిగ్రీలు, పల్నాడు జిల్లా క్రోసూరులో 41 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని కూర్మనాథ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఎండ తీవ్రత నుంచి, అలాగే పిడుగుల బారి నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.

# మోదీ మద్దతు, వ్యాఖ్యలతో రాష్ట్రానికి భరోసా ..!

(మొదటి పేజీ తరువాయి)

మూడేళ్లలో అమరావతిలో నిర్మాణాలు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు కూడా జరపాలని సూచించారు. ఇక అంతా మీ చేతుల్లోనే ఉందంటూ మంత్రి నారాయణకు సీఎం చంద్రబాబు లక్ష్యాన్ని నిర్దేశించారు. "అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమం విజయవంతమైంది. అమరావతి ఆవశ్యకతను వివరించేందుకే ప్రధాని చేతుల మీదుగా పనులు పున:ప్రారంభించాం. అమరావతి ఒక నగరం కాదు... ఒక శక్తిగా మారుతుందన్న ప్రధాని మాటలు స్ఫూర్తిని నింపాయి. రాష్ట్ర వృద్ధి రేటుకు అమరావతి కేంద్రంగా ఉంటుందని ప్రధాని చేసిన వ్యాఖ్యలు భవిష్యత్ రాజధానిని ఆవిష్కరించాయి. నిన్నటి సభతో అమరావతి రాజధానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. దేశానికి అమరావతి రోల్ మోడల్‌గా రూపొందుతుందని ప్రధాని అనడం రాష్ట్రానికి గర్వ కారణం. ప్రధాని మోదీ ప్రసంగం ప్రజల పట్ల ఉన్న అభిమానానికి, రాష్ట్రాభివృద్ధిపై ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచింది. మంత్రులు, నేతలకు అప్పగించిన పనులను బాధ్యతగా వ్యవహరించి బ్రహ్మాండంగా పని చేశారు. లక్షల మంది ప్రజలు పోటెత్తినా ఎక్కడా అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నాం. అన్ని ప్రాంతాల ప్రజల భాగస్వామ్యంతో ఉత్సాహంగా, పాజిటివ్ దృక్పథంతో కార్యక్రమం జరిగింది. సభ నిర్వహణకు సమస్త ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పని చేసింది" అని చంద్రబాబు అభినందించారు మంత్రులు స్పందిస్తూ.. రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమంపై అన్ని వర్గాల ప్రజల్లో సానుకూలత వ్యక్తమైందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రులు పార్థసారథి, సత్యకుమార్, నాదెండ్ల మనోహర్, నారాయణ సీఎంతో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# రైతుల కష్టాలు పట్టవా?

(మొదటి పేజీ తరువాయి)

మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరుశెనగ, టమోటా, అరటి, చీని, పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇది న్యాయమేనా?
చంద్రబాబు గారూ... మిర్చి విషయంలో కూడా మీరు రైతులను నమ్మించి మోసం చేశారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు. క్వింటాలు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా, ఒక్క రైతు నుంచి కాని, ఒక్క ఎకరాకు సంబంధించి కాని, ఒక్క క్వింటాల్ గాని కొనకుండా అన్నం పెట్టే రైతులకు సున్నం రాశారు. మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3 వేల కోట్లు పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు ఖర్చుచేశాం. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నాం. మీరు కొత్తగా ఏమీ చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా? పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు కేటాయించడం దారుణం కాదా? ఇందులో కూడా కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టిన దాఖలాలు ఉన్నాయా? ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే, ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా వ్యవహరిస్తున్నారు. జనాభాలో 60శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారితీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? వెంటనే ప్రభుత్వం తరఫున మార్కెట్లో జోక్యం చేసుకోవాలని, కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను" అంటూ జగన్ స్పష్టం చేశారు.

# కుల గణన కాదు.. కులాల సర్వే చేశారు

(మొదటి పేజీ తరువాయి)

జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టనుందని తెలిపారు. ప్రతి వ్యక్తి దగ్గరికి, ప్రతి ఇంటికి వెళ్లి పారదర్శకంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశ అభివృద్ధిని వేగవంతం చేయడంలో రోడ్లు, రైలు మార్గాలు, విమానాశ్రయాలు, ఓడరేవులు, టెలీ కమ్యూనికేషన్ రంగాల అభివృద్ధి కీలకమని పేర్కొన్నారు. దేశంలోని 90 శాతం జిల్లాల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్రం రూ.లక్షల కోట్లను ఖర్చు చేస్తోందని వివరించారు.
%వాజ్‌పేయి హయాంలో ప్రారంభమైన స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టుల ప్రేరణతో మోదీ ప్రభుత్వం అనేక రాష్ట్ర రాజధానులను, జిల్లా కేంద్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తోందన్నారు. అప్పట్లో స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టుల విధానాన్ని కొన్ని పార్టీలు హేళన చేశాయని తెలిపారు. తెలంగాణలో 2014లో 2,500 కి.మీ. పొడవైన జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం 5,200 కి.మీ.కు పెరిగాయని వెల్లడించారు. పదేళ్లలో రూ.1,25,485 కోట్లను జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం ఖర్చు చేసిందని తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టుల కింద తెలంగాణలో 4,500 కోట్లతో 136 కి.మీ. మేర పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సోమవారంరాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. ఇందులో రూ.4,590 కోట్లతో 138 కి.మీ. మేర చేపట్టిన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, రూ.826 కోట్ల విలువైన కొత్త ప్రాజెక్టులకు భూమి పూజ కార్యక్రమాలు ఉంటాయని కిషన్‌రెడ్డి వివరించారు.

# అధికారులబాధ్యతారాహిత్యం?

**అమరావతి మే 3 ఆంధ్ర ప్రగతి :** సింహాచలం ఆలయంలో చందనోత్సవం నాడు గోడ కూలిన ప్రమాదంలో ఏడుగురు భక్తులు మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం విచారణ నిమిత్తం ఐఏఎస్ అధికారి సురేశ్ కుమార్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీని నియమించగా, ఆ కమిటీ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్, దేవాదాయ శాఖ, కాంట్రాక్టర్ ఈ దుర్ఘటనకు బాధ్యులేనని ప్రాథమిక విచారణలో తేలినట్లు తెలుస్తోంది. కింది నుండి పైవరకూ సంబంధిత శాఖల అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినట్లు సమాచారం. తప్పును ఒకరిపై మరొకరు తోసుకుంటూ బాధ్యత లేదని తప్పించుకునేలా వాదనలు వినిపిస్తున్నట్లు కమిటీ గుర్తించింది. ప్రధానంగా మొదటి నుంచి ఇప్పటి వరకూ చేసిన ఏ పనికీ సరైన అనుమతులు లేవని విచారణలో వెల్లడైంది. తాత్కాలిక గోడ నిర్మాణం ఎందుకు చేపట్టారు? ఎవరు అనుమతి ఇచ్చారు? ఎవరు పర్యవేక్షించారు? అనే విషయాలకు స్పష్టమైన సమాధానం అధికారులు విచారణ అధికారుల ముందు చెప్పలేకపోయారు. అంతే కాకుండా మూడు అంతస్తులు నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ విషయంలోనూ ఎవరి అనుమతులు లేకుండానే ప్రాథమిక పనులు చేయడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా కనబడుతోంది. ఇంకో విషయం ఏమిటంటే అక్కడ తాత్కాలిక గోడ నిర్మాణాన్ని పర్యవేక్షించిన ఇంజినీరింగ్ అధికారి ఎవరూ లేకపోవడం, ఆమోదం కూడా లేకపోవడంతో పునాదులు లేకుండానే కాంట్రాక్టర్ గోడ నిర్మించుకుంటూ వెళ్లారు. ఎటువంటి జాగ్రత్తలు తీసుకోలేదు. వివిధ శాఖల అధికారులు దాటవేత ధోరణిలో చెప్పిన సమాధానాలు అన్నీ విచారణ కమిటీ నమోదు చేసింది. కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందిన తర్వాత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 4 మే 2025

## ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు.

**-జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 03:** ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు చేసే నేపథ్యంలో నంద్యాల జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు అనుమతి వుందని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జొన్నల కొనుగోలు అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు గాను ఇప్పటివరకు 5000 మెట్రిక్ టన్నుల జొన్నలు మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇంకా 25 వేల టన్నుల జొన్నలు కొనుగోలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. రైతు సేవా కేంద్ర పరిధిలో వ్యవసాయ సిబ్బంది ద్వారా షెడ్యూలింగ్ చేసుకున్న తర్వాతనే జొన్నలు అన్లోడింగ్ కి తీసుకొచ్చేలా రైతులకు తెలియజేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఎలాంటి షెడ్యూల్ చేయకుండా జొన్నలు తీసుకొస్తే సంబంధిత రైతుల జొన్నలు కొనుగోలు చేయబడవని తెలిపారు. షెడ్యూల్ చేయించుకున్న ప్రతి రైతు తమ పత్రాలు అనగా ఆధార్, బ్యాంకు పాస్ బుక్ మరియు పొలం పాస్ బుక్ ను కచ్చితంగా తీసుకురావడంతో పాటు అపాయింట్ చేసిన ఏజెన్సీ వారికి ఇచ్చి ఆన్లైన్లో ట్రక్ షీట్ జనరేట్ చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ జొన్నల వెహికిల్స్ ని అన్లోడింగ్ గోడౌన్ కి తీసుకొని వచ్చి రెండు మూడు రోజులు నిరీక్షించవద్దని జేసీ తెలిపారు. రైతులెవ్వరు అపోహలకు గురికావద్దని, ఎఫ్ ఏ క్యూబ్ నాణ్యతా ప్రమాణాల ప్రకారము ఉన్న ప్రతి రైతు జొన్నలను కొనుగోలు చేస్తామని జేసీ వివరించారు.

# చినుకు పడితే చిత్తడే..

## వాహనదారులు , ప్రజల అవస్థలు.

**-ఆర్ అండ్ బి అధికారులారా జర మారోడ్డు వైపు చూడండి. -రోడ్డు బాగు చేయండి.. ప్రయాణికుల ప్రాణాలు కాపాడండి.**

**ఆంధ్ర ప్రగతి మహానంది మే 03:**
మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని మహాదేవపురం వెళ్లే రహదారి యందు చిన్నపాటి వర్షం కురిసిన రోడ్డుపై వర్షపునీరు నిలవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం జిల్లా నాయకులు టి .రామచంద్రుడు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ..చిన్నపాటి వర్షానికి రోడ్డుపై మోకాళ్ళ లోతు నీళ్లు నిలబడిపోయి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారుతుందన్నారు. మహాదేవపురం వెళ్ళు ఆర్ అండ్ బి రహదారిలో రోడ్డు పూర్తి తగ్గు ఉండటంవల్ల నీళ్లన్నీ ఒకే చోట నిలిచిపోయి , స్కూల్ కెళ్లే టటువంటి పిల్లలు, వృద్ధులు, ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికులు అనేకమంది చాలాసార్లు నీళ్లలో కింద పడిపోయి గాయాల పాలవుతున్నారన్నారు. పాలకులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు.ఈ రహదారి బురదమయంగా తయారు కావడంతో, ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు విసుగేత్తిపోతున్నారని,ఈ వర్షాలతో ప్రయాణ కష్టాలు తప్పడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారని



తెలిపారు. జిల్లా ఆర్ అండ్ బి శాఖ మంత్రి,ఆర్ అండ్ బి అధికారులు వెంటనే జోక్యం చేసుకొని పూర్తి గుంతమయంగా ఉన్నటువంటి రోడ్డును ఎత్తు లేపాలని, నీళ్లు నిలవకుండా చేయాలని, ప్రయాణికులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు వేయించాలని కోరారు.ప్రజలందరూ మోకాళ్ళ లోతు నీళ్లలో నిలబడి రోడ్డుపైన నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గౌసియా, నూర్జహాన్, సావిత్రి, మాబు, శీను, రవి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దండి.

**-వ్యసన విముక్తి కేంద్రం (డి అడిక్షన్ సెంటర్) ను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయండి.**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే, 03:**
నవోదయం 2.0 కార్యక్రమం క్రింద నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్ లో మద్య వ్యసనం వల్ల కలిగే దుష్ప్రభావాలు - నియంత్రణ పై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ రవికుమార్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిఈఓ జనార్ధన్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమం క్రింద 129 గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్ది సారా రహిత నంద్యాల జిల్లాగా తీసుకొచ్చేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు సారా వల్ల కలిగే అనర్ధాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా డోన్, బనగానపల్లి, ఆత్మకూరు మండలాల పరిధిలో 19 గ్రామాలు ఏ కేటగిరీగా, 19 గ్రామాలు బి కేటగిరీగా, మిగిలిన గ్రామాల్లో సారా విక్రయ కేంద్రాలు ఉన్నాయని... ఆయా గ్రామాల పరిధిలో సారా వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో వ్యసన విముక్తి కేంద్రం (డి అడిక్షన్ సెంటర్) ను పూర్తి స్థాయి ఏర్పాటు చేసిన మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ జి.రాజకుమారి సూపర్డెంట్ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం వ్యసనపరుల కోసం వ్యసన



విముక్తి కేంద్రం (డి అడిక్షన్ సెంటర్) లో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసి కార్పొరేట్ స్థాయిలో సేవలందించాలని సూచించిందన్నారు. వ్యసన పరుల కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి పురుషుల కోసం ఐదు, స్త్రీల కోసం ఐదు బేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా ట్రీట్మెంట్ కోసం నమోదయ్యే వారి పేర్లను గోప్యంగా ఉంచి వారికి వైద్యం అందజేస్తామనే భరోసాను కల్పించాలన్నారు. ప్రతి నెల రెండవ, నాలుగవ శనివారాల్లో మద్యం నివారణపై అవగాహన కల్పించాలన్నారు.నవోదయం కార్యక్రమం క్రింద అవగాహన కల్పించడం ద్వారా గడ్డిమేకలపల్లి గ్రామాన్ని సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దడం జరిగిందని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కలెక్టర్ కు నివేదించారు. డోన్ మండలంలోని అలెబాద్ తాండాలో పెద్ద ఎత్తున సారా తయారీ చేస్తున్నారని అక్కడి నుంచి సుమారు 10 ప్రాంతాలకు సరఫరా చేయడం జరుగుతుందని ఆ తాండా పై దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ కు వివరించారు.

## నంద్యాల సెంట్రల్ వేర్ హౌస్ వద్ద

# రైతుల పడిగాపులు.

**-రైతులకు నీటి కష్టాలు.**

**-సకాలంలో స్పందించి రైతుల దాహార్తి ని తీరుస్తున్న ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల అసెంబ్లీ.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 03:**నంద్యాల జిల్లా కార్యదర్శి టీ కరిముల్లా మాట్లాడుతూ నంద్యాల జిల్లా సెంట్రల్ వేర్ హౌస్ లో రైతులు జొన్నలు అన్ లోడింగ్ కోసం తీవ్రపడిగాపులు గాస్తున్న విషయం విదితమే అని, రైతుల సమస్యలు తీర్చడంలో మంత్రులు, అధికారులు ఘోరంగా విఫలం చెందారు అన్నది వాస్తవం అని ఎండాకాలంలో కనీసం రైతుల దాహార్తి తీర్చాలన్న కనీస బాధ్యత కూడా లేకుండా మానవత్వం మరచి రైతుల ఉసురుపోసుకుంటున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు కనీస బాధ్యతగా ఈరోజు సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున త్రాగునీటిని సరఫరా చేయడం జరిగిందని తెలిపారు.నంద్యాల ఎస్డిపిఐ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మాజిద్ ఖాన్ మాట్లాడుతూ ఇప్పటికైనా రైతులకు కనీసం మంచి నీటి సౌకర్యం మరియు భోజన సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని కోరారు.ఈ త్రాగునీటి సరఫరా కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు అక్తర్ హుస్సేన్, శిక్షావలి, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.
















# తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి పిల్లలు ఎదగాలి..!

**-పదవ తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందించిన నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 03:**
పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి రాయలసీమ జోన్ లో జిల్లాను మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేసిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అభినందించారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. డిఈఓ జనార్ధన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, డిసిఓ శ్రీదేవి, విద్యార్థినీవిద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి మాసంలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 81 శాతం ఉత్తీర్ణత సాధించి రాయలసీమ జోన్ లోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేసిన విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసించారు. పదవ తరగతి పరీక్షలు ఏ ఉత్సాహంతో చదివి ఉత్తీర్ణులయ్యారో అదే ఉత్సాహం, తపనతో జీవితంలో ఆఖరి మెట్టు వరకు కొనసాగించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. పదవ తరగతి ఉత్తీర్ణతతోనే మురిసిపోకుండా భవిష్యత్తులో రాబోయే పోటీ పరీక్షలలో విజయాలు సాధించేందుకు నిరంతర సాధన చేపట్టాలన్నారు. మన దేశంలో నిర్వహించే రాష్ట్ర, జాతీయ పరీక్షలపై విద్యార్థులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మీ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలతో పాటు, రాష్ట్రం, దేశంలో జరుగుతున్న అన్ని అంశాలపై అవగాహన కలిగి వుంటూ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉండాలన్నారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థుల తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని... తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి పిల్లలు ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, గురువులు చెప్పిన విషయాలు తప్పనిసరిగా వింటే ఉత్తమ ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కలెక్టర్ చెప్పారు. పెద్దలు ఎంతో అనుభవ పూర్వకంగా చెప్పే మాటలే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి దోహద పడతాయని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు హితవు పలికారు. పిల్లలకు అవసరమయ్యే వస్తువులు, పాఠ్యపుస్తకాలు తల్లిదండ్రులే సమకూరుస్తారని... ఆడంబర వస్తువులు కావాలని తల్లిదండ్రులను ఇబ్బంది




పెట్టవద్దని పిల్లలకు బోధించారు. జిల్లాలో ఇంకా 19 శాతం విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు ఉత్తీర్ణత సాధించలేకపోయారని... కారణాలు విశ్లేషించుకుని త్వరలో రాబోయే సప్లిమెంటరీ పరీక్షలో పాస్ అయ్యే విధంగా చదివించి మెలకువలు నేర్పించాలని ఉపాధ్యాయులను తల్లిదండ్రులను ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తే వచ్చే ఆనందం అధికంగా ఉంటుందని ఉంటుందని అందుకు విద్యార్థులు సహకరించాలన్నారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు



సాధించిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ బహుమతులను అందజేసి అభినందించారు. అదే విధంగా వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన ఉపాధ్యాయులను కూడా కలెక్టర్ శాలువాతో సత్కరించారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## శ్రీ నిమిషాంభికాదేవి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 03:**
కర్ణాటక రాష్ట్రం బెంగళూరు మైసూర్ నగరాల మధ్య శ్రీ రంగపట్నం మేజర్ గ్రామ పంచాయతీలో వెలసిన శ్రీ నిమిషాంభికదేవి అమ్మవారికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం మైసూర్ కు వెల్లుతూ మార్గ మధ్యలో ఉన్న పురాతన, ప్రఖ్యాతిగాంచిన శ్రీ నిమిషాంబదేవి అమ్మవారి ఆలయంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేరుకోగానే అమ్మవారి ఆలయ అధికారులు, పూజారులు స్వాగతం పలికి అమ్మవారికి విశేష పూజలు చేయించారు. అనంతరం ఆలయ మర్యాదలతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని సన్మానం చేసి తీర్థ ప్రసాదం అందించి శ్రీ నిమిషాంభ అమ్మవారి చిత్రపటం అందించారు.



## ఇవిన్ అషర్ పేపర్ ప్లేట్స్ యూనిట్ ని ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 03:**
నంద్యాల పట్టణంలోని ఎన్జీవోఎస్ కాలనీలో ఇవిన్ అషర్ పేపర్ ప్లేట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ పేపర్ ప్లేట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తక్కువ ధరలకే ఇక్కడ మనకు కావాల్సిన పేపర్ ప్లేట్లు లభిస్తాయని అలాగే 20 కిలోమీటర్ల వరకు ఫ్రీ డెలివరీ సౌకర్యం కూడా కలదని ఈ అవకాశాన్ని నంద్యాల మరియు నంద్యాల చుట్టుపక్కల ప్రాంతం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వాకా శివ శంకర్ యాదవ్, అజ్మీర్, గుద్దేటి వెంకటేశ్వర్లు, జెపి, బ్యాంకు తిమ్మయ్య, బద్రి శెట్టి రవి , నాగరాజు, మున్నా, ఓబులేసు మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వడ్డే శ్రీనివాసులు భౌతిక ఖాయానికి నివాళులు అర్పించిన ఎన్ఎండి ఫయాజ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 03:** నంద్యాల పట్టణం 19వ వార్డు టిడిపి వార్డు అధ్యక్షులు వడ్డె జనార్ధన్ తమ్ముడు టిడిపి నాయకులు వడ్డే శ్రీనివాసులు (శ్రీను) అకాల మరణం చెందారన్నా విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ శనివారం వారి నివాసానికి చేరుకొని ఆయన భౌతిక ఖాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న హుస్సేన్, 19 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ షేక్ మున్నా, సుబ్బు తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశలు కల్పించాలి.

**-ఈ ఐ వై ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 03**: నంద్యాల లోఘనంగా ది66వ అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాముడు తెలిపారు.జెండా ఆవిష్కరణ చేసిన ఏఐవైఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎన్ రంగనాయుడు ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రనత్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగరాముడు, మాట్లాడుతూ..మన దేశం లౌకికవాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని, శాంతిని ప్రాతినిధ్యం చేసే ఒక గొప్ప సంప్రదాయం కలది. ఈరోజు కాశ్మీర్‌లో వహల్గాం ప్రాంతంలో పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడి మన దేశం మీద కాదు ు మన లౌకికత్వం మీద, మన ఐక్యత మీద, మన ప్రజాస్వామ్య విలువల మీద జరిపిన దాడి. ఈ చర్యలు మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టి, సామరస్యాన్ని ధ్వంసం చేయాలని చూస్తున్న శక్తుల విధ్వంసక ప్రయత్నాలే.ఇలాంటి పరిణామాల పట్ల మన యువత అప్రమత్తంగా, చైతన్యంగా స్పందించాలినిరుద్యోగ భృతి 5000 రూపాయలు ఇవ్వాలని రాష్ట్రంలో అన్ని శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను విడుదల చేసి నిరుద్యోగతకు అండగా నిలవాలని పోలీస్ శాఖలో పోస్టు త్వరగా భర్తీ చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు విష్ణు,జిల్లా సహాయ కార్యదర్శిమధు, నాయకులు అంజి, రవి,పాములేటి, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎంఆర్ఐ సిటీ స్కాన్ పేర్లతో పేద ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది

**-సిటి స్కానింగ్ ఓపీలు చెదులు పడుతున్న కుళ్ళిపోతున్న మాకేం సంబంధం లేదంటున్న ప్రభుత్వ హాస్పిటల్స్ సూపర్డెంట్ మల్లేశ్వరి.**

**-ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగరాముడు.**










**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 03:**
ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న సిటీ స్కానింగ్ సెంటర్ కు ప్రభుత్వ హాస్పిటల్ కు సంబంధం లేదంటూ చెబుతున్న నంద్యాల ప్రభుత్వ సూపర్డెంట్ మల్లేశ్వరి,పేద రోగులు ప్రైవేట్ సిటీ స్కానింగ్ చేయించుకోవడానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న ,నిమ్మకు నీరు ఎక్కినట్టుగా వ్యవహరిస్తున్న స్కానింగ్ యాజమాన్యం.వారం రోజులు గడుస్తున్న ఇప్పటికీ ప్రభుత్వ హాస్పిటల్ లో సిటీ స్కానింగ్ పనిచేయడం లేదు అని చెప్పడం పేద రోగులకు శాపంగా మారింది.తక్షణమే ప్రవేట్ సిటి స్కానింగ్ రద్దుపరిచి పేద రోగులకు అండగా ప్రభుత్వమే సిటీ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం, సిటీ స్కానింగ్ వ్యవహారం తేల్చలేని పరిస్థితిలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని పేద రోగులకు అండగా ఉంటామని తెలియజేయడం జరుగుతుంది
ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేసే సిటి స్కానింగ్ హాస్పిటల్ కు ఎటువంటి సంబంధం లేదని నిర్లక్ష్యంగా చెబుతున్న నంద్యాల ప్రభుత్వ ఆస్పిటల్ సూపర్డెంట్ ,ప్రభుత్వ ఆస్పటల్ యాజమాన్యమే ఎంఆర్ఐ, సిటీ స్కాన్ నిర్వహించేలా చూడాలి.
ప్రభుత్వ హాస్పిటల్ కి సంబంధం లేకుండా ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ హాస్పిటల్లో ఎమ్మారై, సిటీ స్కాన్ సెంటర్లను నడపడం ఎత్తివేయాలిలిఎమ్మారై సిటీ స్కాన్ పేర్లతో పేద ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వ హాస్పిటల్లో ఎంఆర్ఎఫ్ సిటీ స్కాన్ సెంటర్లను ఎత్తివేయాలి. ప్రభుత్వ ఆస్పటల్ యాజమాన్యమే ఎంఆర్ఐ సిటీ స్కాలర్లను నిర్వహించేలా చూడాలి.
జిల్లా అధికార ప్రభుత్వ యంత్రాంగం డిమాండ్ చేసిన ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు
వీటితోపాటు నంద్యాల మెడికల్ కాలేజ్ ఏర్పాటు అయిన తర్వాత హాస్పిటల్ లో ఒక డాక్టర్ కూడా సమయానికి రాకపోవడం అదేవిధంగా 24 అవర్స్ డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండే విధంగా నిర్లక్ష్యం వహిస్తున్నారు అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ రెడ్డి గారేమో అన్ని రకాల మెడిసిన్లు మాకు అందుబాటులో ఉన్నాయి అంటున్నారు కానీ పుట్టగొడుగుల్లా పేద రోగుల పేషెంట్లను బయట మందులు రాసి ఇవ్వడము అందరూ చూస్తూనే ఉన్నారు అయినప్పటికీ ప్రభుత్వ ఆస్పిటల్ లేకుండా డాక్టర్లకు బయట ఉండి నుండి మెడికల్ స్టోర్లకు ఉన్న సంబంధం ఏమిటో అర్థం కాలేదు కాబట్టి తక్షణమే వీటి పైన ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమం చేపడతామని తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్, పట్టణ కార్యదర్శి విష్ణు, మధు, పాములేటి తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ సేవలు చిరస్మరణీయం.

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**



**ఆంధ్ర ప్రగత్తి డోన్ మే 03:**
మే 03 న మన భారత 3వ రాష్ట్రపతి శ్రీ జాకీర్ హుస్సేన్ వర్థంతి సందర్బంగాడోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యంలో మన భారత 3వ రాష్ట్రపతి శ్రీ జాకీర్ హుస్సేన్ వర్థంతి సందర్బంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

## జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత నిభందనలపై అవగాహన ఏర్పాటు.

**-గత వారం రోజుల నుండి మద్యం సేవించి వాహనాలు నడిపిన 182 పై కేసులు నమోదు.**

**-రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరండి.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ మే 93:**
నంద్యాల జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు కర్నూలు రేంజ్ డి ఐ జి కోయ.ప్రవీణ్ ఆదేశాలమేరకు ప్రతి శనివారం జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిభందనలపై పోలీసు అదికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనే ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలనలతో జిల్లా వ్యాప్తంగా అన్నీ పోలీసు స్టేషన్ ల పరిదులలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రహదారి ప్రమాదాలను నివారించవచ్చునని తెలియజేశారు.నంద్యాల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గత వారం రోజులలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పట్టుబడిన సుమారు 27 మంది మైనర్లకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 182 మందిపై కేసుల నమోదు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచడం జరిగింది.ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడపరాదు, సరుకులు రవాణా చేయు వాహనాలలో ప్రయాణికులను చేరవేయరాదు.సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు.మద్యం సేవించి వాహనాలు నడుపరాదు.ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేయడం, డ్రైవర్ కు ఇరు ప్రక్కన ప్రయాణికులను కూర్చోబెట్టుకుని ఆటో డ్రైవ్ చేయడం ప్రమాదకరం.రహదారి ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదములు జరగటం వలన మరణాలు అంగవైకల్యాలు సంభవిస్తున్నాయి కావున ప్రతి ఒక్కరూ వేగం వద్దు ప్రాణం వద్దు అనే విషయాన్ని గ్రహించి సురక్షితంగా గమ్యం చేరాలని తెలియజేశారు.

## రేషన్‌కార్డుదారులకు కెవైసీ గడవు జూన్ 30 వరకు పొడిగింపు

**అమరావతి మే 3 ఆంధ్ర ప్రగతి :** ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ పక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది. అయితే ఏప్రిల్ 30 తేదీ దాటినప్పటికీ కొందరు ఈ కేవైసీ పక్రియను పూర్తి చేయలేదు. ఈ క్రమంలో కేవైసీనీ చేసుకునేందుకు గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు- రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ పక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు. చాలా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడ్డారు. దీంతో రేషన్ డీలర్లపైనే ఆధారపడాల్సి వచ్చింది. కానీ ఈకేవైసీ చేసేందుకు కొందరు రేషన్ డీలర్లు డబ్బులు డిమాండ్ చేసినట్లు- తెలుస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూన్ 30 లోపు ఈ కేవైసీని దగ్గరలోని రేషన్ డీలర్ల వద్ద లేదా ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 4 మే 2025

# ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం.



**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు మే 03:** లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా నందికొట్కూరు మున్సిపాలిటీ కార్యాలయం అంబేద్కర్ సర్కిల్లో. విశాలాంధ్ర విలేఖరి ఆంజనేయులు ఆంధ్రప్రభ విలేకరి పరమేష్ కు శాలువాలతో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు కాటపోగు సోమన్న వేల్పుల ఏసన్న.వి సుధాకర్ శాలువతో సన్మానం చేయడం జరిగింది. అనంతరం పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పత్రికా రంగంలో పనిచేసే పత్రిక విలేకరులు స్వేచ్ఛగా నిజాన్ని నిర్భయంగా రాయాలని సమాజంలో అవినీతిని వెలికితీయాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలబడేది పత్రికని అలాంటి రంగంలో మీరు నిస్వార్థంగాపనిచేయడం నేను గర్వపడుతున్నానని తెలిపారు. నేడు జరుగుతున్న అవినీతి యుద్ధంలో పత్రికారంగం ముందుండాలని పత్రికా మిత్రులు ప్రజల వానిని వినిపించే విధంగా ఉండాలన్నారు. అయితే నేటి ప్రభుత్వాలు పత్రిక రంగంలో పనిచేస్తున్న వారిని గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు వారి గొంతును నొక్కుతూ వారి పైన దాడులకు పాల్పడుతూ పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారని అన్నారు పత్రికా రంగంలో పనిచేసే జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు ఇచ్చి గౌర వేతనంతోపాటు, ఇంటి స్థలాలు ఇల్లు ప్రైవేటు పాఠశాలలో వారి పిల్లలకు రాయితీ బస్సు పాసులు,సౌకర్యం కల్పించాలని. జర్నలిస్టుల పైన దాడులకు పాల్పడితే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పత్రిక యూనియన్ నాయకులు జయరాజు డాలు శేషు సోమన్న ఉషనాళం రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో చనిపోయిన బాలుని కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాల్సిందే..

**-బాలుని మరణం ఐదు లక్షలతో సరిపుచ్చుతారా.?**

**-బాధిత కుటుంబంలోని పిల్లలకు ఉచిత విద్యను అందించి ప్రభుత్వం ఆదుకోవాలి.**

**-కాలనీ వాసులతో కలిసి అధికారులను డిమాండ్ చేసిన సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.**





**ఆంధ్ర ప్రగతి బేతంచెర్ల మే 03:**బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన జిల్లా, మండల, పట్టణ స్థాయి అధికారులు.బేతంచెర్ల మున్సిపాలిటీ పరిధిలోని హనుమన్ నగర్ కాలనీకి చెందిన సయ్యద్ మొహిద్దీన్ (4) అబ్బాయి కుక్కల దారిలో మరణించడం చాలా బాధాకరమైన విషయం అని బాలుని మృతికి సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియాను ఇవ్వాల్సిందే అని మున్సిపల్ కార్యాలయం నందు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని స్పెషల్ అధికారిణి బషీర్ ఉన్నిసా బేగం, తాసిల్దార్ ప్రకాష్ బాబు, సీఐ వెంకటేశ్వరరావు, కమిషనర్ హరి ప్రసాద్ లకు ఇచ్చారు.స్పందించిన ప్రభుత్వ అధికార యంత్రాంగం బాలుని మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి సహాయం అందజేస్తామని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కుక్కల తరలింపును సోమవారం నుండి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు అనంతరం ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, మధు, శ్రీకర్, ప్రదీప్, విజయ్, మారుతి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం.

**-విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి మహానంది మే 03:**
మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో నాలుగు గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ .. శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి పలుచోట్ల విద్యుత్ తీగల మీద చెట్లు విరిగిపడటం వల్ల విద్యుత్ మరమ్మత్తులు చేస్తున్నామన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 1:30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని,విద్యుత్ విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# నీట్ పరీక్ష కేంద్రాల ఏర్పాట్లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**-భద్రత ఏర్పాట్లు తీసుకోవలసిన చర్యలపై పోలీసు అధికారులకు దిశ నిర్దేశం.**

**-ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ మే 03:**
నంద్యాల జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా ఈ నెల 04 వ తేదీ ఆదివారం నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష జరుగనున్న సంధర్భంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అదికారులను ఆదేశించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష జరుగనున్న కేంద్రాలను అనగా గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, ఈ ఎస్ సి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, జూనియర్ కళాశాల మొదలగు పరీక్షా కేంద్రాలను నేడు సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నంద్యాల జిల్లాలో నీట్ పరీక్ష రాసేందుకు సుమారు 1172 అభ్యర్థులు పాల్గొననున్నారు.నంద్యాల పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సమయానికి చేరుకునేలా




చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు పరీక్షలు ముగిసిన వరకు తెరవడానికి వీలులేకుండా చర్యలు తీసుకోవాలి.అభ్యర్థులను నిర్దేశించిన సమయంలోపు మరియు పరీక్షా కేంద్రంలో పలికి వెళ్లే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలి.సెల్ఫోన్లు,స్మార్ట్ వాచెస్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున అభ్యర్థులను మరియు అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది మినహా ఇతరులను



అనుమతించరాదని సూచించారు. అవసరమైతే పరీక్షా కేంద్రాల చుట్టుప్రక్కల డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు.
పరీక్ష కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా బందోబస్తు విధులు నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఆర్డీవో విశ్వనాధ్, తాసిల్దార్ ప్రియదర్శిని,నీట్ కోఆర్డినేటర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఆశవర్కర్స్ ను కార్మికులుగా గుర్తించి 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలి.

**-నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి. -సిఐటియు డిమాండ్.**

**ఆంధ్ర ప్రగతి డోన్ మే 03:**
ఆశా వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించి కనీస వేతన 26 వేల రూపాయలు ఇవ్వాలని ఒప్పంద జీవోలు విడుదల చేయాలని ఆశా కార్యకర్తల నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని ఆశా కార్యకర్తలకు చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ మే నెల 20వ తేదీ జరుగు సమ్మెను జయప్రదం చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు వి యేసురత్నం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి రమణకుమారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలు నిత్యము గర్భవతులకు బాలింతలకు చిన్న పిల్లలకు సేవలు చేస్తూ ఉన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ ఒక్కటి ఆశ కార్యకర్తలకు వర్తించడం లేదు. ఆశా కార్యకర్తల పైన రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు జరుగుతున్నాయి. గత 20 సంవత్సరాలుగా పేదలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచి ఇతర సౌకర్యాలు కల్పించాలని విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు అనారోగ్యంతో



మరణించిన ఆశ కార్యకర్తలను ప్రభుత్వం గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మే 20వ తేదీ జరుగు దేశవ్యాప్త సమ్మెలో కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వము కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొని వచ్చింది. వీటివల్ల కార్మికులకు ఉపయోగము లేకుండా పారిశ్రామికవేత్తలకు ఉపయోగపడుతున్నాయి. ఎనిమిది గంటల పని విధానం స్థానంలో రోజుకు 10 గంటలు 14 గంటలు పనిచేయాలని ఒత్తిడి వర్కర్ల పైన పెరుగుతుంది. ఇప్పటికే పని భారం తిరిగింది.ఆశా కార్యకర్తకులకు సంబంధం లేని పనులు చేయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య రంగానికి జిడిపి లో నిధులు కేటాయించాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ ఆపాలి ప్రజా సంపదను కాపాడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా కార్యకర్తలకు 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. 20 సంవత్సరాలుగా పేదలకు సేవలు చేస్తున్న ఆశ కార్యకర్తలకు కనీస వేతనాలు పెంచి అమలు చేయాలి. పై డిమాండ్ల సాధన కోసం మే 20 తేది జరుగు సమ్మెలో ఆశా కార్యకర్తలందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. స్థానిక డిఎంహెచ్వో వెంకటరమణ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు షమీం శివమ్మ జయలక్ష్మి పాల్గొన్నారు.

# రాజధానికి నిధులు లేకుండా చాక్లెట్ తోనే సరిపుచ్చిన ప్రధాని మోదీ.

**రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర రాజధానికి నిధులు మంజూరు చేసుకోవాలి. సిపిఐ.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 03:**
రాష్ట్ర రాజధానికి నిధులు మళ్లించకుండా కేవలం చాక్లెట్ ఇచ్చి సరిపుచ్చిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి త్వరగా నిధులు మంజూరు చేయాలనీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. జి. నాగరాముడు సిపిఐ జిల్లా సమితి సభ్యుడు డి. శ్రీనివాసులు. ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ..
దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి 2014లో రాష్ట్ర రాజధానికి ప్రారంభానికి పర్యటించినప్పుడు గుప్పెడు మట్టి కుమ్మరించి. గ్లాసు నీరును ఇచ్చి




పోవడం జరిగిందని అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2025లో మరోసారి రాష్ట్ర రాజధానికి పర్యటించ డానికి వచ్చిన నరేంద్ర మోడీ కేవలం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు చాక్లెట్ ఇచ్చి సరిపుచ్చడం రాష్ట్ర అభివృద్ధి ఏమాత్రం జరుగుతుందని ప్రశ్నించడం జరిగిందన్నారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రారంభోత్సవానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీని రాష్ట్రానికి పిలిచి నిధులపై ఏమాత్రం హామీలు తీసుకోకుండా వేలాదిమందిని రాజధానికి పిలిచి సభలు ఏర్పాటు చేసి ప్రారంభమై అయిపోయిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీని ఢిల్లీకి పంపడం జరిగింది కానీ రాష్ట్ర రాజధాని పూర్తి చేయాలంటే కొన్ని కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని కేంద్రంలో కూడా కూటమి ప్రభుత్వం అధికారులు ఉంది కావున రాష్ట్ర రాజధాని పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేపించుకొని పూర్తిచేయాలని పై నాయకులు పిలుపునిచ్చారు.

# అవుకు చెన్నకేశవ స్వామి ఆలయాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాం.

**-మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.**

**ఆంధ్ర ప్రగతి అవుకు మే 03:**
అవుకు పట్టణంలోని పురాతన శ్రీ భూదేవి సమేత చెన్నకేశవస్వామి.. ఆలయాన్ని అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వెల్లడించారు. నేడు దేవాలయ అభివృద్ధిపై మంత్రి చెన్నకేశవ స్వామి ఆలయంలో ఎండోమెంట్, పోలీస్ అధికారులతో %డ% రైతు సంఘంతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చెన్నకేశవ స్వామి ధూప దీప నైవేద్యాలకు తన సొంత నిధులు వెచ్చించి నిర్వహిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇక నుంచి తిరునాళ్ల ఉత్సవాలను దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది కంటే.. అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. అవుకు చెన్నకేశవ ఆలయాన్ని పూర్తిగా ప్రక్షాళన చేస్తామని మంత్రి తెలిపారు.. అలాగే ప్రత్యేకంగా ఆలయానికి ఒక నూతన కమిటీని నియమిస్తామన్నారు.. ఆలయ మాన్య భూములపై



మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. ఆలయంలోని సమస్యలను గుర్తించి అభివృద్ధి చేసి తీరుతామన్నారు. ప్రజలు ఎవరైనా పెళ్లిళ్లు చేసుకునేందుకు వీలుగా షెడ్డు, ఒక హాల్ నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించి అభివృద్ధి చేస్తామన్నారు.ఈ నెల 9 వ తారీఖు నుండి మొదలై 16వ తేదీ వరకు జరిగే శ్రీ భూలక్ష్మీ సమేత చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు.. అవుకు చరిత్రలో జరగని విధంగా అంగరంగ వైభవంగా జరిగేందుకు నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ జిల్లా అధికారులు, సీఐ మంజునాథ్



రెడ్డి, ఎస్సై రాజారెడ్డి, అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఉగ్రసేనారెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, చల్లా విజయ భాస్కర్ రెడ్డి, పట్టణ టిడిపి నాయకులు వెంకటరమణ నాయక్, అరవింద్ నాయక్, తిక్కన్న, దంతెల రమణ, బశెట్టి శ్రీరాములు, బత్తిన మద్దిలేటి గౌడ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు బీసీ అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ ఆధ్వర్యంలో కామ్రేడ్ మునిస్వామి 9వ వర్ధంతి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 03:**
కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసిన మహెూన్నత వ్యక్తి కామ్రేడ్ కె.మునిస్వామి అని ప్రముఖ న్యాయవాది ఎం.నాగభూషణం రెడ్డి, డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు ఎ.వి.భాస్కర్ రెడ్డి,టి.శివరాం అన్నారు. ముందుగా కామ్రేడ్ కె.మునిస్వామి 9వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ న్యాయవాది ఎం.నాగభూషణం రెడ్డి,సీనియర్ నాయకులు జి.కొండయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మోటార్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు బి.లక్ష్మన్న, ఎం.వెంకట రాముడు,కోశాధికారి సుబ్బారెడ్డి,మైకు రాజా, సిఐటియు మండల అధ్యక్షులు పి.రామాంజనేయులు, కోశాధికారి బి.నాగమద్దయ్య,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోయిలకొండ నాగరాజు హాజరు అయ్యారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ.. మునిస్వామి కార్మిక ఉద్యమమే ఊపిరిగా బ్రతికిన మహెూన్నత వ్యక్తి అని కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కొరకు తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడు అని వారు కొనియాడారు.




ఆయన భౌతికంగా దూరమవ్వడం కార్మిక ఉద్యమానికి తీరని లోటు అని వారు పేర్కొన్నారు. కార్మిక వర్గం కోసం ఆయన చేసిన కృషే కార్మికుల గుండెల్లో ఆయనకు చిరస్థాయిగా స్థానం కల్పించిందని వారు కొనియాడారు.ఏది ఏమైనా కామ్రేడ్ కె.మునిస్వామి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం హిందూ స్మశాన వాటిక లోని మునిస్వామి స్తూపం దగ్గర నివాళులు అర్పించారు.కామ్రేడ్ కె.మునిస్వామి గారి వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఎర్రగుంట్ల డ్రైవర్ల తరఫున భాస్కర్,సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మద్దిలేటి,మోహన్ రావు,గిడ్డయ్య, వెంకటేశ్వర్లు,ఆజీపీరా, ఎర్రన్న,నూర్ భాషా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మద్య నియంత్రణతోనే నేరాలకు అడ్డుకట్ట!

**మే 3 ఆంధ్ర ప్రగతి :**
భారీగా మద్యం అమ్మకాలు సాగాలన్నదే ప్రభుత్వాల లక్ష్యంగా ఉంది. మద్యంతో ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ప్రభుత్వాలు గమనించడం లేదు. మద్యం ఆదాయంతో కిలో రూపాయి బియ్యం, పెన్షన్లు ఇవ్వడానికి, ఉచి పథకాలకు ప్రభుత్వాలు అలవాటు పడ్డాయి. అందుకే మద్యనిషేధాన్ని అమలు చేయడం లేదు. తాగి చచ్చినా ఫర్వాలేదు... మద్యం అమ్మకాలు సాగాలి.. ఆదాయం పెరగాలన్న ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలు ఇందుకు భిన్నంగా లేవు. నిజానికి ఉచిత పథకాలు ఆపితే మద్యం అమ్మకాల వైపుచూడాల్సి రాదు. తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలపై అదుపు లేకుండా పోతోంది. మద్యం ధరలు పెంచినా అమ్మకాలు ఆగడం లేదు. మద్యం ప్రధాన ఆదాయ వనరు కావడంతో తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలపై అజమాయిషీ లేకుండా పోతోంది. బ్రాండ్ ఏదైనా డబ్బులు తెచ్చి పెడుతోంది. మద్యం, గంజాయి వంటివి అందుబాటులో ఉండడంతో జులాయిలు అకృత్యాలకు తెగబడుతున్నారు. మత్తులో ఉన్న వారిలో దూకుడు స్వభావం, విపరీత ధోరణి ఉంటుంది. ఇదే నేరాలకు దారి తీస్తోంది.విపరీత ప్రవర్తన, సమాజంపై ద్వేష భావం ఉండేవారికి మద్యం మత్తు తోడైతే అది తీవ్రమైన నేరాలకు కారణమవుతుంది. అందువల్ల మద్యం,గంజాయి లభ్యం కాకుండా అరికట్టే మార్గాలు ఆలోచించాలి. అకృత్యాల కట్టడికి ఏం చేయాలన్నది చర్చించాలి. మహిళలపై లైంగిక నేరాలు, అత్యాచారాలకు పాల్పడు తున్న వారిలో మద్యం మత్తులో ఉన్నవారెందరన్నది గణాంకాలు తీయాలి. అలాగే ఎక్కడపడితే అక్కడ మద్యం లభిస్తోంది. దీనికి తోడు గంజాయి లభ్యత కూడా పెరిగింది. చెడు సావాసాలతో మత్తులో మునిగి నేరాలకు పాల్పడుతున్నారు. దీనికంతటకీ నిరుద్యోగం, పనులు లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఇవన్నీ అరికట్టేందుకు ఏం చూయాలో ఆలోచించి ముందుకు కదిలితేనే నేరాలను అరికట్టగలం. ఇటీవల గంజాయి కూడా విపరీతంగా పట్టుబడుతోంది. ఎంతగా స్వాధీనం చేసుకున్నా రవాణా ఆగడం లేదు. దీనికి కారణం మార్కెట్లో డిమాండ్ కారణంగా గంజాయి పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎపితో పోలిస్తే తెలంగాణలో మద్యం అమ్మకాలు పెరిగాయి. మద్యం అమ్మకాలతో పాటు నేరాలు, ఘోరాలు కూడా పెరుగుతున్నాయి. మద్యం మత్తులోనే నేరాలు జరుగుతున్నట్లు పోలీసులు కూడా అంగీకరిస్తున్నారు. అత్యాచారలు, దొంగతనాలు, కిడ్నాప్‌లు ఇలా అనేక రకాలైన నేరాలకు మద్యం కారణం అవుతోంది. సంపూర్ణ మద్యనిషేధం విధిస్తామని అధికారంలోకి వచ్చినప్పుడు నాటి సిఎం జగన్ హామీ ఇచ్చి డొల్ల కంపెనీల బ్రాండ్లతో వేలకోట్లు సంపాదించారు. మద్యం కుంభకోణంపై ఇప్పుడు సిట్ విచారణ సాగుతోంది. మద్యం అమ్మకాలు లేకపోతే ప్రభుత్వం నడిచే పరిస్థితిలో లేదు. దీంతో మద్యం అమ్మకాలను బాహాటంగానే ప్రోత్సహిస్తున్నారు. ఇష్టం వచ్చిన బ్రాండ్లతో అమ్మకాలు చేసి ఖజానా నింపుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడా..ఇక్కడా అన్న తేడా లేకుండా నేరాలు పెరుగుతున్నాయి. అంతెందుకు పార్టీ కార్యకర్తలకు మందు లేనిదే కాలు బయట పెట్టడం లేదు. పార్టీ ఏదైనా.. కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనాల్లో మద్యంతోపాటు ముక్క లేనిదే కదలడం లేదు. అత్యాచార ఘటనల్లో అనేకం కేవలం మద్యం కారణంగానే జరిగినట్లుగా గుర్తించారు. రేపిస్టులకు కఠిన శిక్షలు పడితే ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవు. ప్రభుత్వం తాము కఠినంగా ఉన్నామని అనుకుంటే సరిపోదు. కఠినంగా ఉంటున్నారన్న సందేశం ప్రజల్లోకి వెళ్లగలిగేలా చేయాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు జరగవు. అలా చేయాలనుకున్న వారు కూడా



జంకుతారు.అక్రమాలు, అకృత్యాలపై ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉండడం వల్లనే దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. అవి ఒక్క ఎపిలోనే జరుగు తున్నాయని చెప్పడానికి లేదు. తెలంగాణతో పాటు ఘనత వహించిన యూపిలో కూడా జరుగుతూనే ఉన్నాయి. గొప్పలుచెప్పుకుంటున్న కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న కేరళలోనూ జరుగుతున్నాయి. రాక్షసులకు ప్రాంతం ఏదన్నది ముఖ్యం కాదు. రాక్షస ప్రవృత్తి ఉన్నవారు ప్రపంచమంతా నిండి ఉన్నారు. అలాంటి వారికి మద్యం తోడవుతోంది. వారికి కఠిన శిక్షలు అమలు చేయాల్సి ఉంది. ఏదైనా అరాచక సంఘటన జరిగినప్పుడు ఉమ్మడిగా ఎలా ముందుకు వెళ్లాలన్న ఆలోచనచేయాలి. ఇకపోతే ఇటీవల చోటు చేసుకుంటున్న సామూహిక అత్యాచార ఘటనలను చూస్తే సామాన్యలకు కూడా భయమేస్తోంది. బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఉంది. చిన్నపిల్లలను కూడా వదలడం లేదు. కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించి కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలన్నింటికి మద్యపానం, మాదక ద్రవ్యాల వాడకం అన్నది ప్రధాన కారణమవుతోంది. పోలీసలు దర్యాప్తుల్లో ఇదే తేలుతోంది. ఆయా ఘటనల్లో నిందితులు పూటుగా మద్యం సేవించి.. ఆ మైకంలో ఉచ్ఛనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. మద్యం, గంజాయి విచ్చల విడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వానికి ఒడిగడుతున్నారు. అత్యాచార ఘటనల్లో అరెస్టవుతున్న నిందితుల్లో 60 శాతం మంది వరకూ మద్యం మత్తులో ఉన్నప్పుడే ఆ పైశాచిక చర్యకు పాల్పడుతున్నట్లు వెల్లడవుతోంది. మద్యం విచ్చలవిడిగా అమ్మడం,మాదక ద్రవ్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోక పోవడం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో పాలకులు గుర్తించాలి. మత్తులో పేట్రేగుతున్న ఉన్మాదులు..వరుసగా సామూహిక అత్యా చార ఘటనలకు పాల్పడుతున్న తీరును ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయాలి. అత్యాచార ఘటనల నిరోధానికి ఉమ్మడిగా పోరాడాలి. దీనికి ఫలానా వారు ప్రభుత్వంలో ఉన్నారు కనుక వారే బాధ్యులని నిందించలేం. ఎందుకంటే వారు చేసే అకృత్యాలకు అధికారపార్టీ వారు లైసెన్స్ ఇవ్వలేదు. వారు మద్యం మత్తులో చేసే ఘటనలు కనుక మద్యం అమ్మకాలపై ఆలోచన చేయాలి. ఇలాంటి ఘటనల్లో దోషులకు కఠిన శిక్షలు వేసేలా చేయాలి. మత్తులో ఉన్నవారికి విచక్షణ ఉండదు. తమ చర్యలపై నియంత్రణ ఉండదు. పశువాంఛ బయటపడే క్రమంలో అమానుష చర్యలకు తెగబడుతుంటారు. అలాంటి సందర్భాల్లో బాధితులు ఎవరైనా వారిని ఎదిరించినా, వారి నుంచి తప్పించుకోవటానికి ప్రయత్నించినా మరింత రెచ్చిపోతారు. హింసాత్మక చర్యలకు దిగుతారు. వీటిని మానసిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. మద్యం మత్తులో ఉండే వ్యక్తికి అదే మైకంలో ఉన్న మరో ఇద్దరు, ముగ్గురు తోడైతే వారి పశుత్వానికి అడ్డూ అదుపు ఉండదు. అలాంటి సందర్భాల్లో వారికి నిస్సహాయంగా, ఎదురించలేని స్థితిలో మహిళలు ఎవరైనా కనిపిస్తే అఘాయిత్యానికి తెగబడతారు. తాను ఒక్కడినే కాదని.. తనతో పాటు మరి కొందరు ఉన్నారన్న భరోసాతో మరింతగా రెచ్చి పోతారు. తమవల్ల వారికి ఏమవుతుందో అన్న భయం కానీ..తరవాత తామేవుతామో అన్న ఆలోచనకానీ ఆ సమయంలో ఉండదు. అందువల్ల యువతకు పని కల్పించడం, ఖాళీగా లేకుండా చూడడం, మద్యంపై నియంత్రణ విధించడం అవసరం అని పాలకులు గుర్తించాలి.

## జీతాలు.పెంపు జీవో నెంబర్.57. 132, 142, 680 జీఓలు, అమలు టెండర్ విధానం రద్దు చేయాలి.

### -మే 20వ తేదీ జరుగు సమ్మెను జయప్రదం చేయండి. -సిఐటియు పిలుపు

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 03:**
టెండర్ల విషయంలో హైకోర్టు తీర్పులు అమలు మరియు57. 132, 142, 680 జీఓలను అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసు రత్నం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సాలయ్య కోరారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు కావస్తున్నది. తమ ప్రాణాలను పణంగా పెట్టి సమాజంలో ఇతరులెవరూ చేయలేని విధులు నిర్వహిస్తున్నారు. ప్రజారోగ్యం, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ప్రజల ప్రాణాలు కాపాడుతున్నారు. అయినా ఈ కార్మికుల బాగోగుల గురించి ఏ పార్టీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. చాలీచాలని జీతాలతో ఆకలిబాధలు భరిస్తూ నిత్య దరిద్రంలో బతుకుతున్నారు.

పంచాయతీ కార్మికులు పోరాడి సాధించుకున్న జీఓలు దశాబ్దాల తరబడి అమలు కావడం లేదు. కార్మికులందరికీ గుర్తింపు కార్డు, కనీసవేతనాలు, ఈ పి ఎఫ్, ఈ ఎస్ ఐ లతో పాటు టెండర్ విధానం రద్దు డిమాండ్ల సాధనకై మే 20వ తేదీ జరుగు సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొనాలని వారు. 2019 ఫిబ్రవరి 8 వ తేదీ జారీ చేసిన జిఓ ఎం ఎస్ నెంబర్ 132 లో గుర్తింపు కార్డు, కనీస వేతనం, పి ఎఫ్.ఈ ఎస్ ఐ ప్రతినెల 5వ తేదీ లోపు జీతాల చెల్లింపు దహన సంస్కారాలకు రు 15000/- లు చెల్లింపు , పార్ట్ టైమర్స్ కి సం బంధించి జిఓ ఎం ఎస్ నెంబర్ 142 గ్రీన్ల అంబాసిడర్ లకు 2020 జనవరి నుండి నెలకు రూ. 10000/- లు జీతం చెల్లిస్తామంటూ 2019 అక్టోబర్ లో జారీ చేసిన జీఓలు ఏ ఒక్కటీ అమలుకి నోచుకోలేదు. గతం నుండి విధులు నిర్వహిస్తున్న కార్మికులను టెండర్లు అవసరం లేకుండానే విధుల్లో కొనసాగించాలని 20215 మరియు 2023 లో



జూన్ 27. తారీఖున.హైకోర్టు తీర్పునిచ్చింది. పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమీషనర్, అన్ని జిల్లాల కలెక్టర్లు, డి పి ఓ లను బాధ్యులుగా చేస్తూ హైకోర్టు తీర్పులో స్పష్టంగా పేర్కొన్నది. అయినా నేటికీ హైకోర్టు తీర్పులను అధికారులు అందరూ బేఖాతరు చేస్తున్నారు. కార్మికులకు గత 8 ఏళ్లుగా ఒక్క పైసా కూడా జీతాలు పెంచలేదు. రాష్ట్రమంతా ఒక్కటే జీతం చెల్లించడం లేదు. రూ. 2500/- నుండి 12000/- లు ఇస్తున్నారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర వంటి ఆకర్షణీయ నినాదాలతో హోరెత్తిస్తూ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రచారానికి వందల , వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మంచినీళ్లలా పాలకులు ఖర్చు చేస్తున్నారు. నిత్యావసర సరుకుల ధరలు, కరెంట్ చార్జీలు, పెట్రోలు, డీజల్, వంట గ్యాస్ ధరలు విద్యా- వైద్య ఖర్చులు ఇంటి కిరాయిలు అనేక రెట్లు పెరిగాయి., విషవాయువులు పీల్చుకుని నిత్యం రోగాల బారిన పడుతూ తమ బిడ్డలకు మూడుపూటలా కడుపు నిండా తిండి కూడా పెట్టుకోలేని దుస్థితి లో పంచాయతీ కార్మికుల జీవితాలు కునారిల్లి పోతున్నాయి.గ్రామ పంచాయతీ కార్మకులు అత్యధిక మంది దళితులు, గిరిజనులు, , మైనార్టీలు, బలహీన వర్గాలకు చెందిన వారు.అందువల్లనే పాలకులు పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పట్టించుకోకుండా తీవ్ర. నిర్లక్ష్యం వహిస్తూ ఏళ్ల తరబడి దగా చేస్తున్నారు.

1.గత 8 ఏళ్లుగా జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా జి ఓ ఎం ఎస్ నెంబర్ 36, ది 1-3-2024 ప్రకారం పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి చెల్లించాలి.

2. 1999 లో జారీ చేసిన జీవో ఎం ఎస్ నెంబర్ : 551 ప్రకారం కార్మికులందరికీ గుర్తింపు కార్డులు, కనీసవేతనాలు, ఈ పి ఎఫ్, ఈ ఎస్ ఐ అమలు చేయాలి

3.. ప్రతినెలా 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలి, బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి.

4. . జీఓలు 57.132, 142, 680 లను ఏ విధమైన మినహాయింపులు లేకుండా అమలు చేయాలి.

5. టెండర్లకు సంబంధించి హైకోర్టు తీర్పు ను అన్ని స్థాయిల్లో అమలు చేయించాలి, అమలు చేయ నిరాకరించిన అధికారులపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

6. పార్ట్ టైమర్స్ కు ప్రభుత్వమే ఎం టి ఎస్ వేతనాలు చెల్లించాలి.

7.హైకోర్టు తీర్పు ప్రకారం పంచాయితీకార్మికులు తొలగించి ఉంటే వెంటనే విడుదలకు తీసుకొని వాళ్లకు రావాల్సిన బకాలు చెల్లించాలి

8. పంచాయతీలో పనిచేస్తున్న చదువుకున్న డిగ్రీ బీఈడీ చేసిన వారికి పంచాయతీలో ఖాళీలను బట్టివారినినియమించాలిప్రమోషన్ ఇవ్వాలి. పై డిమాండ్ల పరిష్కారం కోసం మే 20వ తేదీ సమ్మెలో పాల్గొంటున్నామని జిల్లా పంచాయతీ అధికారి సుబ్బారెడ్డికి మెమోరాండం ఇవ్వడం జరిగినది.

## పెంచలకోన బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

### అధికారులతో సమీక్షించిన మంత్రి ఆనం



నెల్లూరు **మే 3 ఆంధ్ర ప్రగతి :**పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మి అమ్మవార్లను శనివారం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దర్శించుకున్నారు. పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పెంచలకొన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆనం ఆదేశాలు జారీచేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున చలువ పందిళ్లు ఏర్పాట్లు- చేయాలని అధికారులకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. 12 రోజుల పాటు- కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. రెండు నెలల క్రితం పులి సంచరిస్తోందని సోషల్ మీడియాలో వచ్చిన నేపథ్యంలో ఫారెస్ట్ డిపార్ట్మెరట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆనం ఆదేశించారు. అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆర్ అండ్ బీ రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయ అర్చకుల సూచనల మేరకు ఆగమ శాస్త్రం ప్రకారం బ్రహోత్సవాలకు ఏర్పాట్లు- చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు.

## అమరావతి పనులు బాధ్యత కేంద్రానిదే

### ఐదేళ్లుగా ఎందుకు ఆలస్యం చేశారో మోడీ చెప్పాలి

### సీపీఐ జాతీయ కార్యదర్శి, నారాయణ డిమాండ్



తిరుపతి, **మే 3 ఆంధ్ర ప్రగతి :** గత ఐదు సంవత్సరాలుగా అమరావతి పనులు ఆగిపోయినందుకు ప్రధాని నరేంద్ర మోడీయే బాధ్యత వహించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు.. పనులు ఆగిపోవడంపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. అమరావతి రీలాంచ్‌పై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు.. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పది సంవత్సరాలకు రాజధాని నిర్మాణానికి పునాదిరాయి వేశారు.. అయితే, దేశంలో కొత్త రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులు ఇవ్వాల్సింది.. అలా ఇవ్వకుండా అప్పు ఇప్పించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు.. అమరావతి పునఃనిర్మాణం సభలో ప్రధాని మోడీ ప్రత్యేక హోదా మాట ప్రస్తావనే లేదని దుయ్యబట్టారు నారాయణ..మరోవైపు.. కేంద్ర ప్రభుత్వం కుల గణన చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తోందన్నారు నారాయణ.. 2029 కల్లా కుల గణన పూర్తిచేసి బీసీ రిజర్వేషన్ అమలు చేయాలన్నారు.. రాష్ట్రంలో కోడికత్తి, వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులు అలానే ఉన్నాయి.. ఆ కేసులను కూడి నిగ్గు తేల్చాలి అని సూచించారు. ఏపీ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లిన మీడియా, సోషల్ మీడియాకి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తులిపారు.

## రైతుల పట్ల జగన్ కు ఎప్పుడూ చిత్తశుద్ధి లేదు

**మంత్రి నాదెండ్ల విమర్శలు**

**మే 3 ఆంధ్ర ప్రగతి :**
ఆంధ్రప్రదేశ్ రైతుల పట్ల జగన్ కు ఎప్పుడూ చిత్తశు ద్ధి లేదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలను తమ ఎన్డీయే ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుని చెల్లించిందని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. రైతుల సంక్షేమానికి, వారికి సకాలంలో చెల్లింపులు జరపడానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు.

గత ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన సుమారు రూ.1,674 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతులకు ఆర్థికంగా అండగా నిలవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన



పేర్కొన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 5.65 లక్షల మంది రైతుల నుంచి 35.94 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని వివరించారు. ఇందుకు గాను రూ.8,277.59 కోట్లను కేవలం 24 గంటల వ్యవధిలోనే నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన వెల్లడించారు.అదేవిధంగా, ప్రస్తుత రబీ సీజన్‌లో కూడా ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోందని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1,16,627 మంది రైతుల నుంచి 12.38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, దీనికి సంబంధించిన రూ. 2,722.81 కోట్లను కూడా 24 గంటల్లోనే రైతుల ఖాతాలకు బదిలీ చేశామని ఆయన వివరించారు. రైతుల కష్టానికి తక్షణమే ప్రతిఫలం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సత్వర చెల్లింపుల విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రైతులకు అన్ని విధాలా మద్దతుగా నిలవడం, వారి ఉన్నతికి కృషి చేయడమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ప్రధాన అజెండా అని నాదెండ్ల మనోహర్ పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దుతూ, అన్నదాతలకు అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ మేరకు పలు గ్రాఫ్ లను కూడా మంత్రి నాదెండ్ల సోషల్ మీడియాలో పంచుకున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఆఖరి బంతికి ఆర్‌సీబీ విజయం

## విరాట్, బెథెల్, షెఫర్డ్ హాఫ్‌సెంచరీలు

## ఆయుష్ మాత్రే సెంచరీ మిస్ - షెఫర్డ్ : (14 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 53 నాటౌట్)



షెఫర్డ్ : (14 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 53 నాటౌట్)

బెంగళూరు: ఐపీఎల్‌లో అత్యధిక అభిమానగణం కలిగిన చెన్నై సూపర్ కింగ్స్–రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్ ఉగ్రరూతలూగించింది. ముఖ్యంగా ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించాక చెన్నై అదిరే ఆటతో ఆకట్టుకున్నా.. ఆఖరి బంతికి ఓడాల్సి వచ్చింది. పేసర్ యష్ దయాళ్ ఈ ఓవర్‌ను కట్టుదిట్టంగా వేయడంతో ఆర్‌సీబీ కేవలం 2 పరుగుల తేడాతో గట్టెక్కింది. అలాగే 16 పాయింట్లతో తిరిగి టాప్‌లోకి చేరి ప్లేఆఫ్స్ బెర్త్ దాదాపు ఖాయం చేసుకుంది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 5 వికెట్లకు 213 పరుగులు చేసింది. విరాట్ (33 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 62), బెథెల్ (33 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 55), షెఫర్డ్ (14 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 53 నాటౌట్) చెలరేగారు. పథిరనకు మూడు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో చెన్నై 20 ఓవర్లలో 5 వికెట్లకు 211 పరుగులు చేసి ఓడింది. ఆయుష్ మాత్రే (48 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో 94), జడేజా (45 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 77 నాటౌట్) ఆకట్టుకున్నారు. ఎన్‌గిడికి మూడు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా షెఫర్డ్ నిలిచాడు.

%ఆయుష్ అదిరేలా..: భారీ ఛేదనలో చెన్నై ఇన్నింగ్స్ సజావుగానే ఆరంభమైంది. ఓపెనర్ ఆయుష్ మాత్రే అద్భుత ఆటతీరుతో కదం తొక్కాడు. అతడికి జడేజా మధ్య ఓవర్లలో సహకారం అందించాడు. ఇద్దరూ మూడో వికెట్‌కు 114 పరుగులందించారు. అటు ఆర్‌సీబీ ఫీల్డర్లు నాలుగు క్యాచ్‌లను వదిలేసినా.. చివరి ఓవర్‌లో చెన్నైకి నిరాశ తప్పలేదు. మరో ఓపెనర్ రషీద్ (14) విఫలమైనా.. మాత్రే మాత్రం జోరును ఆపలేదు. భువీ వేసిన ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో 4,4,4,6,4,4తో 26 పరుగులు సాధించాడు. అయితే వరుస ఓవర్లలో రషీద్, కర్రాన్ (5) వికెట్లను కోల్పోవడంతో పవర్‌ప్లేలో 58/2 స్కోరుతో నిలిచింది. ఆ తర్వాత కూడా లయ దెబ్బతినకుండా మాత్రే–జడేజా ఆర్‌సీబీ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. 25 బంతుల్లో తొలి హాఫ్ సెంచరీ సాధించిన మాత్రే పదో ఓవర్‌లో 6,6,4తో స్కోరును వంద దాటించాడు. 16వ ఓవర్‌లో మాత్రే, జడేజా క్యాచ్‌లను వదిలేశారు. అయితే మాత్రే 94 పరుగుల వద్ద సిక్సర్‌కు వెళ్లి క్రునాల్ క్యాచ్‌తో వెనుదిరగ్గా, బ్రెవిస్ (0) ఎల్బీ అయ్యాడు. అయితే రీప్లేలో బంతి లెగ్ స్టంప్‌ను మిస్ అవుతున్నట్టు తేలింది. ఈ ఇద్దరినీ ఎన్‌గిడి అవుట్ చేశాడు. ఇక ఆరు బంతుల్లో 15 పరుగులు కావాల్సిన వేళ హైడ్రామా నెలకొంది. పేసర్ యష్ మూడో బంతికి ధోనీ (12)ని అవుట్ చేయగా దూబే (8 నాటౌట్) సిక్సర్‌తో ఉత్కంఠ పెరిగింది. ఆఖరి బంతికి ఫోర్ రావాల్సి ఉండగా ఒక్క పరుగే తీసిన చెన్నై ఓడక తప్పలేదు.



ఓపెనర్ల జోరు: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరుకు ఓపెనర్లు విరాట్, బెథెల్ అదిరే ఆరంభాన్ని అందించారు. ఇద్దరూ మైదానం నలువైపులా బౌండరీలు బాదేయడంతో స్కోరు దూసుకెళ్లింది. అయితే వీరున్నంత సేపే జోరు కనిపించగా.. ఆ తర్వాత చెన్నై బౌలర్ల కట్టడితో నెమ్మదించింది. కానీ స్వల్ప స్కోరుకు పరిమితం కావాల్సిన ఆర్‌సీబీని చివర్లో షెఫర్డ్ ఆదుకున్నాడు. తొలి ఓవర్‌లోనే బెథెల్ హ్యాట్రిక్ ఫోర్లతో ధాటిని కనబర్చగా.. పేసర్ ఖలీల్ ఓవర్‌లో రెండు సిక్సర్లు బాదాడు. అయితే నాలుగో ఓవర్‌లో బెథెల్ క్యాచ్‌ను జడేజా, పథిరన సమయస్ఫూర్తి లోపంతో వదిలేశారు. అటు విరాట్ ఆరో ఓవర్‌లో 6,4తో పవర్‌ప్లేలో జట్టు 71 పరుగులతో నిలిచింది. ప్రమాదకరంగా మారిన ఈ జోడీకి పేసర్ పథిరన షాక్ ఇచ్చాడు. పదో ఓవర్‌లో బ్రెవిస్ డైవింగ్ క్యాచ్‌తో బెథెల్ వెనుదిరిగాడు. తర్వాతి ఓవర్‌లో విరాట్ 6,4,4తో 29 బంతుల్లో వరుసగా నాలుగో హాఫ్ సెంచరీని అందుకున్నాడు. కానీ ఆ వెంటనే కర్రాన్‌కు చిక్కాడు. అయితే దేవ్‌దత్ (17), రజత్ (11), జితేశ్ (7) ఆకట్టుకోలేదు.



ఆయుష్ మాత్రే (48 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో 94),



# ఇంగ్లండ్ పర్యటనకు షమీ కష్టమే

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేసర్ మహమ్మద్ షమీ పేలవ ప్రదర్శనపై టీమిండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ సీజన్‌లో షమీ తీవ్రంగా నిరాశపర్చాడన్నాడు. షమీ వైఫల్యం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టులోని అతని స్థానంపై ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో మహమ్మద్ షమీ దారుణంగా విఫలమయ్యాడు. 3 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసి 48 పరుగులు ఇచ్చాడు. దాంతో అతనికి మరో ఓవర్ ఇచ్చేందుకు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ భయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 38 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఓడించింది. రూ. 10 కోట్ల భారీ ధర పెట్టి షమీని కొనుగోలు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు నిరాశే ఎదురైంది. అతని వైఫల్యం జట్టు విజయవకాశాలు దెబ్బతీసింది.ఇప్పటి వరకు ఆడిన 9 మ్యాచ్‌ల్లో షమీ 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక పరుగులు సమర్పించుకున్న తొలి భారత పేసర్‌గా చెత్త రికార్డ్‌ను మూటగట్టుకున్నాడు. మహమ్మద్ షమీ ప్రదర్శనపై ఓ ఛానెల్‌లో మాట్లాడిన ఆకాశ్ చోప్రా.. అతను ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లడం కష్టమేనని అభిప్రాయపడ్డాడు.'మహమ్మద్ షమీ ఐపీఎల్ ఫామ్ ఆందోళనకు గురి చేస్తోంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో షమీ లేకపోవడంతో బుమ్రా ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. ఆ సిరీస్‌లో షమీ ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేదని అంతా అనుకున్నారు. కానీ ప్రస్తుతం షమీ ఫామ్ చూస్తుంటే ఆందోళనగా ఉంది. షమీ బౌలింగ్‌లో పేస్ తగ్గింది. సరైన లెంగ్త్‌ల్లో బౌలింగ్ చేయడం లేదు. షమీ ప్రధాన బలమే పేస్. లైన్ అండ్ లెంగ్త్ బౌలింగ్. కానీ అతని బౌలింగ్‌లో నిలకడ లోపించింది. ఒకే ప్రదేశంలో బంతులు వేయలేకపోతున్నాడు.ఐపీఎల్ తర్వాత భారత జట్టు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. అక్కడ షమీ ఇలాంటి బౌలింగ్‌తో ఎలా రాణిస్తాడు? గాయం తర్వాత షమీ ఇలా బౌలింగ్ చేయడం తీవ్ర నిరాశకు గురి చేసింది. గాయం నుంచి కోలుకొని గతేడాదిగా ఆడుతున్నా.. అతను ఇంకా రిథమ్ అందుకోలేదు.




# ఆసియా కప్ టోర్నీ నిర్వహణ ప్రశ్నార్థకం?

మ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి వల్ల భారత్–పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలపై ఎఫెక్ట్ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది జరగాల్సిన 2025 ఆసియా కప్ టోర్నమెంట్‌లో భారత్ పాల్గొనడంపై గందరగోళం నెలకొంది. ఒకవేళ భారత్ లేకపోతే టోర్నీకి ఆదరణే ఉండదు. స్పాన్సర్లు కూడా ఆసక్తి కనబర్చరు. అందుకే ప్రస్తుత పరిస్థితుల కారణంగా టోర్నీ వాయిదా పడే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.'ఆసియా కప్ సెప్టెంబర్‌లో జరగనుంది. ఈసారి టోర్నీకి ఆతిథ్య హక్కులు భారత్ వద్దే ఉన్నాయి. కానీ, టోర్నీని యూఏఈ లేదా శ్రీలంక వేదికగా నిర్వహించే ఛాన్స్ ఉంది. షెడ్యూల్ కూడా ప్రకటించాల్సి ఉంది. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా ఆసియా కప్ వాయిదా పడే అవకాశం ఉంది. భారత్– పాకిస్థాన్ మధ్య ఇప్పుడు సంబంధాలు సరిగ్గా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో టోర్నీ నిర్వహించే అవకాశాలు చాలా తక్కువ' అని క్రికెట్ వర్గాలు తెలిపాయి. గతంలో ఎప్పుడూ లేనట్లుగా ఈసారి గ్రాండ్‌గా నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారు. టోర్నీలో 8 జట్లు టీ20 ఫార్మాట్‌లో తలపడేలా ప్లాన్ చేశారు. కొత్తగా ఒమన్, హాంగ్ కాంగ్ ఆసియా కప్‌లో ఆడనున్నాయి. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, హాంగ్‌కాంగ్ జట్లు పోటీ పడనున్నాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్‌లు నిర్వహించేలా ప్లాన్ చేశారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీ నిర్వహణే ప్రశ్నార్థకంగా మారింది.భారత సీనియర్ పురుషుల జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ టూర్‌లో బంగ్లాతో మూడు వన్డే, మూడు టీ20లు ఆడాల్సి ఉంది. అయితే బంగ్లాదేశ్ పర్యటనకు కూడా భారత్ వెళ్లే అవకాశం తక్కువేనని తెలుస్తోంది. ఐసీసీ క్యాలెండర్ ఇయర్‌లో బంగ్లాదేశ్‌తో సిరీస్ ఆడేందుకు వీలు ఉంది. కానీ, ఇది కొనసాగే అవకాశాలు కనిపించడం లేదు. భారత్‌కు సంబంధించిన రాష్ట్రాలపై ఆ దేశ నేత చేసిన కామెంట్స్ దీనికి కారణం' అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.కాగా, ఇరు దేశాల మధ్య భద్రతా కారణాల వల్ల గతంలోనే భారత్– పాక్ ద్వైపాక్షిక సిరీస్‌లు రద్దయ్యాయి. ఈ రెండు జట్లు ప్రస్తుతం ఐసీసీ టోర్నీల్లోనే తలపడుతున్నాయి. అయితే ఈ విషయంలోనూ ఐసీసీ దృష్టిపెట్టాలని రీసెంట్‌గా బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పేర్కొన్నారు.

# డ్రగ్స్ కేసులో పట్టుబడిన రబాడ!

## అందుకే ఐపీఎల్‌కు దూరం



న్యూఢిల్లీ: డ్రగ్స్ వాడినట్టు తేలడంతో దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడ సుమారు నెలరోజులపాటు ఐపీఎల్‌కు దూరమయ్యాడు. గుజరాత్ తరఫున రెండు మ్యాచ్‌లు ఆడిన రబాడ.. గత నెల మూడున హఠాత్తుగా స్వదేశం వెళ్లిపోయాడు. అయితే, వ్యక్తిగత కారణాలతో రబాడ లీగ్‌ను వీడినట్టు గుజరాత్ ఫ్రాంచైజీ తెలిపింది. కానీ, రిక్రియేషనల్ డ్రగ్స్ (మాదక ద్రవ్యాలు లాంటివి) వాడినట్టు పరీక్షల్లో తేలడంతో అతడిపై తాత్కాలికంగా వేటుపడింది. ఈ విషయాన్ని రబాడ స్వయంగా ఓ ప్రకటనలో తెలిపాడు. సౌతాఫ్రికా టీ20 లీగ్ సమయంలో అతడు డోపింగ్ నిబంధనలను అతిక్రమించినట్టు సమాచారం. సామర్థ్యాన్ని పెంచే డ్రగ్ కాకపోవడంతో.. గతంలో కొన్ని కేసుల్లో విధించిన శిక్షల ప్రకారం అతడిపై విధించిన సస్పెన్షన్ ముగిసినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం రబాడ ఐపీఎల్‌కు తిరిగి వచ్చాడు. మంగళవారం ముంబైతో జరిగే మ్యాచ్‌లో అతడు బరిలోకి దిగే అవకాశం ఉంది.




# నిషిక పతక మోత

జాతీయ సీనియర్ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ యువ జిమ్నాస్ట్ నిషిక అగర్వాల్ ఒకే రోజు మూడు పతకాలు కైవసం చేసుకొని సంచలనం సృష్టించింది. శనివారం పుణెలోని శివఛత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఈ పోటీల్లో తొలుత నిషిక వాల్టింగ్ టేబుల్ విభాగంలో (12.883) స్వర్ణం సాధించింది. ఫ్లోర్ ఎక్సర్‌సైజ్‌లో నిషిక 11.433 స్కోరుతో రెండో స్వర్ణం సొంతం చేసుకుంది. బ్యాలెన్సింగ్ బీమ్ విభాగంలో నిషిక 10.967 స్కోరుతో రజతంతో మెరిసింది. శుక్రవారం జరిగిన ఆల్‌రౌండ్ విభాగంలో నిషిక స్వర్ణం సాధించడం తెలిసిందే. మొత్తంగా ఈ పోటీల్లో నిషికకు ఇది నాలుగో పతకం.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మరోమారు జోడీ కట్టబోతున్న రష్మిక, విజయ్



ఆన్‌స్క్రీన్‌పై కొన్ని జోడీలకు ప్రత్యేకమైన ఫ్యాన్స్ ఉంటారు. అలాంటి ఓ జోడీనే విజయ్ దేవరకొండ- రష్మికలదని చెప్పవచ్చు. వీరిద్దరూ కలిసి వెండితెరపై రెండుసార్లు సందడి చేశారు. వీరిద్దరూ కలిసి 'గీత గోవిందం'లో నటించి మంచి ఆన్‌స్క్రీన్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. దీని తర్వాత 'డియర్ కామ్రేడ్'తో అలరించారు. ఈ చిత్రం కమర్షియల్‌గా హిట్ కాకపోయినప్పటికీ యూత్‌కు బాగా కనెక్ట్ అయింది. కెరీర్‌లో ఎన్ని సినిమాలు చేసినా ఈ చిత్రం వారికెంతో ప్రత్యేకమని గతంలో విజయ్, రష్మిక ఇద్దరూ వెల్లడించారు.ఇప్పుడు ఈ జోడీ మరోసారి ప్రేక్షకులను పలకరించనున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా మైత్రీ మూవీస్ పెట్టిన ఓ పోస్ట్‌కు రష్మిక రి÷-లపై ఇవ్వడంతో ఆ వార్తలకు బలం చేకూరింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'కింగ్‌డమ్'తో బిజీగా ఉన్నారు. దీనితో పాటు ఆయన మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందనున్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ వచ్చే నెల నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభించుకోనుందని సమాచారం. ఇప్పుడీ చిత్రంలో విజయ్ సరసన రష్మిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై నిర్మాణసంస్థ ఓ పోస్ట్ పెట్టింది. వేచి చూద్దాం అని అర్థం వచ్చేలా ఉంది. దీనికి రష్మిక ఓకే..' అంటూ నవ్వుతున్న ఎమోజీలను పోస్ట్ చేశారు. దీంతో వీరిద్దరి జోడీ ఖరారైందని అభిమానులు భావిస్తున్నారు. ఇదే నిజమైతే ముచ్చటగా మూడోసారి ఈ జోడీని చూడొచ్చని సంబరపడుతున్నారు.

# శ్రీలీలకు మరో లక్కీ ఛాన్స్



ఒక్కప్పుడు ఐటమ్ సాంగ్స్ కోసం సెపరేట్ గా కొంత మంది హాట్ బ్యూటీలు ఉండే వారు. లేదంటే సెపరేట్‌గా కొంత మోడల్స్ అని ఐటెం గర్ల్స్ అని విదేశాల నుంచి తెల్ల తోలు బ్యూటీలని దింపే వారు. ఎందుకంటే హీరోయిన్‌లు ఇలాంటి పాటలు చేయడానికి నిరకరించేవారు. కానీ ప్రజంట్ స్టార్ హీరోయిన్స్ మాత్రం ఐటెం సాంగ్స్ చేసేందుకు ఏ మాత్రం వెనకాడడం లేదు. క్రేజ్‌కి క్రేజ్, రెమ్యునరేషన్‌కి రెమ్యునరేషన్ వస్తుండడంతో అసలు వదులుకోవడం లేదు. ఇందులో భాగంగా తాజాగా టాలీవుడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల.. మరో స్టార్ హీరోతో ఐటెం సాంగ్ చేసే ఛాన్స్ దక్కిందట. మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వ్రిద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లు సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఇందులో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఇందులో ఓ మాస్ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నాడట బుచ్చిబాబు. దీని కోసం రామ్ చరణ్ సరసన శ్రీ లీల స్టెప్పులు చేయబోతోందట. ఈ ఫుల్ ఎనర్జిటిక్ మాస్ సాంగ్‌తో థియేటర్ దద్దరిల్లేలా చేయనుందట శ్రీలీల. ఈ వార్తల్లో ఎంత వరకు నిజం ఉందో తెలినప్పటికీ ప్రజంట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# చిక్కుల్లో గాయకుడు సోనూ నిగమ్



ప్రముఖ గాయకుడు సోనూ నిగమ్ (చిక్కుల్లో పడ్డారు. ఇటీవల బెంగుళూర్‌లో జరిగిన ఓ ప్దర్శనలో పలహల్గామ్ ఘటనపై అనుచితంగా నోరు పారేసుకున్నాడు. దీంతో ఇప్పుడు అతనిపై అంతా మండిపడుతున్నారు. అక్కడ ఓ అభిమాని తనతో దురుసుగా ప్రవర్తించాడని ఆయన వెల్లడించారు.

సోనూ నిగమ్ వేదికపై పాటలు పాడుతున్న సమయంలో ఓ అభిమాని కన్నడలోనే పాడాలంటూ డిమాండ్ చేశాడు. దీంతో సహనం కోల్పోయిన సోనూ పాటలు పాడడం ఆపేసి కన్నడ ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడారు. పహల్గాం విషాదాన్ని ప్రస్తావించారు. 'పహల్గాంలో ఏం జరిగిందో దానికి ఇదే కారణం. కచ్చితంగా ఇదే.. ఇప్పుడు మీరు ఏం చేశారో అలాంటి కారణంగా ఆ దాడి జరిగింది. డిమాండ్ చేసే ముందు కనీసం మీ ముందు ఎవరున్నారో చూడండి' అని ఘాటు-గా స్పందించారు. సోనూ భాషను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినప్పటికీ కొందరి మనోభావాలు దెబ్బతిన్నాయి. దీంతో ఆయన భాషా విద్వేషాన్ని రెచ్చగొట్టారని కన్నడ ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సింగర్‌పై కొంతమంది ఆడియన్స్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు- సమాచారం.

# చిరు సరసన నయనతార?



చిరంజీవి, అనిల్ రావిపూడి కలయికలో వస్తున్న చిత్రంపై అనేకానేక ఊహాగానాలు వస్తున్నాయి. ఇందులో చిరుకు సరసన నయనతారను తీసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన ఈ చిత్రం ఇప్పుడు రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో చిత్రబృందం పడింది. ఇందులో చిరుకు జోడీగా ఇద్దరు కథానాయికలు కనిపించనున్నట్లు- ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, అందులో ఓ నాయిక పాత్ర కోసం నటి నయనతారను తీసుకునేందుకు చిత్ర వర్గాలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై నయన్‌తో చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లు- జరిగితే ఇది చిరు - నయన్‌ల కాంబోలో హ్యాట్రిక్ సినిమా కానుంది. వీళ్లిద్దరూ గతంలో 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' సినిమాల్లో కలిసి సందడి చేశారు. ఇక ఈ చిత్రంలో మరో పాత్ర కోసం ఓ యువ నాయికను ఖరారు చేయనున్నారు. వినోదం, యాక్షన్, కుటుంబ అంశాలతో అల్లుకున్న కథతో రూపొందనున్న చిత్రమిది. చిరంజీవి దీంట్లో శివ శంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో కనిపించనున్నారు. హీరో వెంకటేశ్ ఓ ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నారు. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.

# సిద్దు జొన్నలగడ్డ.. బ్రేక్‌తో కొత్త ప్లాన్!



టాలీవుడ్‌లో 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' సినిమాలతో స్టార్ హీరోగా ఎదిగిన సిద్దు జొన్నలగడ్డ ఇటీవల 'జాక్' సినిమాతో షాక్ తిన్నాడు. ఈ యాక్షన్ కామెడీ సినిమా సమ్మర్ లో మంచి స్లాట్ లో రిలీజ్ అయ్యింది. అయినప్పటికీ తొలి రోజు నుంచే డిజాస్టర్‌గా నిలిచింది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం ఆడియన్స్‌ను ఆకర్షించలేకపోయింది.అలాగే సిద్దు క్రియేటివ్ ఇన్వాల్వ్‌మెంట్, అతని భారీ రెమ్యునరేషన్ టాలీవుడ్‌లో హాట్ టాపిక్ గా మారాయి. ఇక నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ కూడా ఆర్థికంగా ఈ సినిమాతో గట్టిగానే నష్టపోయాడు. అయితే 'జాక్' ఫెయిల్యూర్‌తో సిద్దు జొన్నలగడ్డ ఆలోచనలో పడ్డట్లు తెలుస్తోంది. 'టిల్లు' ఫ్రాంచైజీ విజయాల తర్వాత, ఈ సినిమా అతని ఇమేజ్‌ను దెబ్బతీసింది.సినిమా కథ, ఎక్స్‌క్యూషన్‌లో లోపాలు, సిద్దు టిల్లు క్యారెక్టర్‌ను రిపీట్ చేసినట్లు ఫీలవడం వంటి విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, సిద్దు తన నెక్స్ట్ స్టెప్స్‌పై జాగ్రత్తగా ఆలోచిస్తున్నాడు. తన కొత్త సినిమా 'తెలుసు కదా' షూటింగ్ పూర్తి చేసిన తర్వాత లాంగ్ బ్రేక్ తీసుకోవాలని నిర్ణయించాడు. 'తెలుసు కదా' సినిమా ఈ ఏడాది రిలీజ్ కానుంది. నీరజ కోన డైరెక్షన్‌లో రూపొందుతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు.ఈ సినిమాపై ఇప్పటి వరకు పెద్దగా హైప్ అయితే లేదు. ఇక రిలీజ్ సమయానికి ప్రమోషన్ కంటెంట్ పైనే ఆధారపడి ఉంటుంది. ఈ సినిమా తర్వాత సిద్దు 'టిల్లు క్యూబ్', 'బాడస్' సినిమాలపై దృష్టి పెడతాడు. కానీ, ఈ సినిమాల స్క్రిప్ట్‌లపై మరింత టైమ్ తీసుకుని, జాగ్రత్తగా పనిచేయాలని ప్లాన్ చేస్తున్నాడు.'జాక్' వివాదాలు, నష్టాల తర్వాత సిద్దు జొన్నలగడ్డ తన కెరీర్‌ను రీబిల్డ్ చేసుకోవాలని చూస్తున్నాడు. 'టిల్లు' ఫ్రాంచైజీలో అతని కామెడీ టైమింగ్, స్వాగ్ అభిమానులను ఆకర్షించాయి. కానీ, 'జాక్'లో ఆ మ్యాజిక్ మిస్ అయింది. ఈ సినిమాలో సిద్దు రా ఏజెంట్ రోల్‌లో కనిపించాడు, కానీ కామెడీ, సీరియస్‌నెస్ మధ్య బ్యాలెన్స్ కుదరలేదని విమర్శలు వచ్చాయి. ఈ అనుభవంతో సిద్దు తన స్క్రిప్ట్ సెలక్షన్‌పై మరింత ఫోకస్ చేస్తున్నాడు.

# బాక్సాఫీస్ వద్ద 'హిట్ 3' జోరు..




నాచురల్ స్టార్ నాని, శ్రీనిధి శెట్టి కాంబినేషన్ లో తెరకెక్కిన చిత్రం హిట్ 3. క్రైమ్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ సినిమా నిన్న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిల్, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదలై సూపర్ హిట్ తెచ్చుకుంది. దీంతో బాక్సీఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ రాబడతోంది. తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా ఏకంగా 43 కోట్ల రూపాయల గ్రాస్ వసూల్ చేసింది. ఈ మేరకు మేకర్స్ పోస్టర్ రిలీజ్ చేశారు. నాని కెరీర్ లోనే తొలి రోజు భారీ కలెక్షన్స్ సాధించిన చిత్రంగా హిట్ 3 నిలిచింది. మరో రెండు మూడు రోజుల్లోనే ఈ మూవీ రూ. 100 కోట్ల క్లబ్ లో చేరనుంది. ఇప్పటికే నాని నటించిన దసరా మూవీ రూ.100 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసిన సంగతి తెలిసిందే.